APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 02 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 291 | పేజీలు : 12 | వెల : 5/-



ప్రభంజనం సృష్టించిన సింగరేణి పరిరక్షణ సదస్సు 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

**అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు**

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధ వారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గు ర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమ లు చేసిన వినూత్న విధానాలతో సాను కూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు

మిగతా 2వ పేజీలో..

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు?

- తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే విమర్శలా
- కోటి ఎకరాల మాగాణంగా కెసిఆర్ తీర్చిదిద్దారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
- తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్, నీలగిరివార్త :** కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపో తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీ ఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ.3.50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబ ద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపిం చారు. అప్పుల కారణంగా ఢిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడి యా సమావేశంలో కేటీఆర్ మాట్లా డారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా? అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలం గాణను కోటి ఎకరాల మాగాణిగా కేస ఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రం లో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయే నాటికి ఆ సంఖ్య

మిగతా 2వ పేజీలో..



## వాట్సాప్ యూజర్ నేమ్ ఫీచర్‌కు బ్రేక్

**మెటాకు కేంద్రం నోటీసులు.. వివరాలు ఇవ్వాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** వాట్సప్‌లోని యూజర్‌నేమ్ ఫీచర్ విషయంలో మెటాకు కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని సూచించింది. అప్పటి వరకు భారత పౌరులకు యూజర్‌నేమ్ ఫీచర్ రోల్ అవుట్‌ను ఆపాలని పేర్కొంది. ఈ వ్యవహారంలో సంప్రదింపులు పూర్త య్యాకనే ఈ అంశంపై ముందుకెళ్లా లని నోటీసుల్లో పేర్కొంది. యూజర్ నేమ్ విషయంలో సైబర్ నిపుణుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రముఖుల పేర్లతో మోసాలకు పాల్ప డే అవకాశం ఉందని, దుర్వినియోగా నికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. ఫోన్ నంబర్ ప్రైవసీని కాపాడుతూ యూజర్ నేమ్ ఆప్షన్‌ను వాట్సప్ తీసుకొస్తోంది. దీనివల్ల యూ జర్లు ఫోన్ నంబరును షేర్ చేయా ల్సిన అవసరం ఉండదు. కేవలం యూజర్ నేమ్‌ద్వారా సంభాషణలను జరపవచ్చు. ప్రస్తుతం యూజర్

మిగతా 2వ పేజీలో..


## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

- ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలి
- శాఖల వారీగా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదే శాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అను గుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదా య సమీకరణపైసీరియస్‌గా దృష్టి సారిం చాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం వీడాలని అన్నారు. హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖ లకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. బుధ వారం ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పని చేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగు పరుచు కోవాలని సీఎం సూచించారు. ఏఐ టెక్నా లజీని ఉపయోగించుకుని లబ్ధిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసు కోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజె క్టులను, ఇతర పనులను పూర్తి చేసేం దుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొద టి ప్రాధాన్యంగా తీసుకోవాలని

మిగతా 2వ పేజీలో..



### ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

- పెద్దగా ప్రభావం ఉండేలా కనిపించని పరిస్థితి
- వరి బదులు ఆరుతడి పంటలపై సిఎం రేవంత్ సూచనలు

2 లో..

## వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

- రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు
- అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది
- వైఫల్యాలపై చర్చకు సిద్ధం
- సిఎం రేవంత్‌కు బీఆర్ఎస్ నేత హరీష్‌రావు సవాల్



**హైదరాబాద్, నీలగిరివార్త :** శిల్పకళావేదికసాక్షిగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైం దని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిప డ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లి సిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్త గా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతులకోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నా రని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం చేస్తున్నార ని ఆరోపించారు. 2027మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికిచేసిన మొత్తం బడ్జెట్ కేటాయింపులేసుమారు రూ.82వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం

మిగతా 2వ పేజీలో..




### బస్సు ఢీకొని విద్యార్థి మృతి

- చేవెళ్లలో ఘటన
- కారును తప్పించే క్రమంలో ఢీకొన్న బస్సు
- ఇంటర్ సెకండియర్ విద్యార్థి మృతి

2 లో..



### బైక్ దొంగల ముఠా అరెస్ట్

- ఇద్దరు పాత నేరస్థులకు రిమాండ్

2 లో..

## ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల కీలక పాత్ర

- నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి
- డాక్టర్స్ డే సందర్భంగా మంత్రి దామోదర వ్యాఖ్యలు



**హైదరాబాద్, నీలగిరివార్త :** డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజన ర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణా లను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నా రన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవ లు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవ స్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రం లో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యుల కు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభు త్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు

మిగతా 2వ పేజీలో..



### ఔటర్ రింగ్ రోడ్డుపై కాల్పుల కలకలం

- పోలీసులపై మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ దాడి
- ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు

2 లో..

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

- తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీకి శంకుస్థాపన
- అందుబాటులో నైపుణ్యం కలిగిన మానవ వనరులు
- హీరో సంస్థ ఎపికి రావడానికి ప్రత్యేక కృషి చేశా
- సిఎం చంద్రబాబు వెల్లడి



**తిరుపతి, నీలగిరివార్త :** ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దు తు న్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు అన్నారు. తిరుపతిలో హీరో మో టార్స్ జీపీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మెరుగైన మౌలి క సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మా నవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హీరో సంస్థ తిరుపతికి రావ డానికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, మరో రాష్ట్రానికి వెళ్లాల్సిన సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కొత్త తరం బ్యాటరీ ఆధారిత వాహనాల తయారీ కూడా తిరుపతిలోని హీరో ప్లాంట్‌లోనే జరగ నుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ యు వత ప్రతిభావంతులని, ప్రపంచ స్థాయి సాంకేతికతను అందిపుచ్చుకునే సామర్థ్యం వారికి ఉందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగాఇంజినీరింగ్ చదు వుకున్న విద్యార్థులు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్ర దేశ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతాలు, పోర్టు లు, రోడ్లు, రైల్వే అనుసంధానం, విద్యుత్, నీటి వనరులు పరిశ్రమలకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. త్వరలో దుగ్గరాజుపట్నం పోర్టు, నాలుగు లైన్ల రైల్వే మార్గాలు అందుబాటులోకి రావడంతో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉంది

**తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చా రు. రాష్ట్ర అజెండా మారుస్తానన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని హార్డ్ వర్క్‌నే నమ్ముకోవాలని కవిత సూచించారు.

# రేవంత్ రెడ్డికి రైతులు బుద్ధి చెప్పడం ఖాయం

**బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**



**నిజామాబాద్, నీలగిరివార్త :** రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.

# బైక్ దొంగల ముఠా అరెస్ట్

**ఇద్దరు పాత నేరస్థులకు రిమాండ్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 295 వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ దొంగతనంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను అత్తాపూర్ పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ షానవాజ్, మహమ్మద్ మొయిజ్ మోహియుద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న శాస్త్రీపురానికి చెందిన నూర్, ఫర్హాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా జల్సాలు, చెడు వ్యసనాల కోసమే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న వాటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్, సుజుకి బర్గ్‌మన్, యాక్టివా వాహనాలు ఉన్నాయి. అరెస్ట్ అయిన వారు గతంలోనూ పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# బస్సు ఢీకొని విద్యార్థి మృతి

**వికారాబాద్, నీలగిరివార్త :** చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తా వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ విద్యార్థి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. కందాడ గ్రామానికి చెందిన షేర్ కృష్ణారెడ్డి రెండో కుమారుడు సాత్విక్‌రెడ్డి.. మొయినాబాద్‌లోని ఓ ప్రవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం కళాశాలకు వెళ్లేందుకు బస్సు కోసం చౌరస్తాలో వేచి ఉన్నాడు. అదే సమయంలో ఆర్టీసీ బస్సు.. దాని ముందు ఉన్న కారును తప్పించే క్రమంలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న విద్యార్థిని ఢీకొంది. ఈ ఘటనలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# వాట్సాప్ యూజర్ నేమ్ ఫీచర్‌కు బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

నేమ్‌ను రిజర్వ్ చేసుకునేందుకు వాట్సప్ అనుమతిస్తోంది. యూజర్ నేమ్‌లో 3 నుంచి 35 క్యారక్టర్లను అనుమతిస్తారు. అందులో సెలబ్రిటీలు, అత్యున్నత స్థాయి వ్యక్తుల పేర్లను అనుమతించబోరు. యూజర్ నేమ్‌వల్ల ఫోన్ నంబరు కనిపించదని, పెద్ద గ్రూపుల్లో మీరు యాడ్ అయినప్పుడు మీ ప్రైవసీకి రక్షణ లభిస్తుందనేది వాట్సప్ వాదన. ఫోన్ నంబర్‌ను షేర్ చేయకుండా చాట్ చేయడానికి వాట్సప్ తీసుకొచ్చిన యూజర్ నేమ్ సదుపాయంపై సైబర్ నిపుణులు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. సుపరిచిత వ్యక్తుల పేర్లతో నకిలీ యూజర్‌నేమ్స్ సృష్టించి, ప్రజలను మోసం చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తోందని హెచ్చరిస్తున్నారు.

# ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

మొదటిపేజీ తరువాయి..

సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని మఖ్యమంత్రి పేర్కొ న్నారు.

# వైఫల్యాలపై దృష్టి మరల్చే ఎత్తులు

మొదటిపేజీ తరువాయి..

చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు.

# ప్రభంజనం సృష్టించిన సింగరేణి పరిరక్షణ సదస్సు

- తలలో నాలుకలా బాల్క సుమన్...
- మరో ఉద్యమానికి శ్రీకారం : మిర్యాల
- జ్ఞానానికి ప్రాణం పోసిన హరీష్ రావు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి పరిరక్షణ సదస్సులో హరీష్ రావు బోధనలో స్పష్టత, సరళత, లోతైన అవగాహన కల్పించాయి. మంచిర్యాల జిల్లా క్యాతన పల్లిలోని ఏం.ఎన్.ఆర్ గార్డెన్స్ కేంద్రంగా బుధవారం నిర్వహించిన ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, టీ.బీ.జీ.కే.ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, హరీష్ రావు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్, దుర్గం చిన్నయ్య, దివాకర్ రావు, కోనేరు కోనప్ప, పుట్ట మధు, మున్సిపల్ చైర్మన్ సంధ్యారాణి రమేష్, నాయకులు జాన్సన్ నాయక్, రాజా రమేష్ దంపతులు, విజిత్ రావు, మూల రాజి రెడ్డి హాజరయ్యారు. సహాయ సహకారాలు అందించడం మొదలు తమదైన శైలిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అందరికీ తలలో నాలుకలా ఉండే బాల్క సుమన్ ఇటీవల జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు మొదటిసారి రావడంతో బాల్క అభిమానులు జిల్లానలుమూలల నుండి తరలి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం నేపథ్యంలో జరుగుతున్న పరిస్థితులు, పరిణామాల పై బాల్క సుమన్, మిర్యాల రాజిరెడ్డి స్పష్టమైన సందేశం, సమచారం కార్మికులకు ఇచ్చారు. కార్మికులకు, సింగరేణి సంస్థకు సంబంధించి విరుద్ధంగా జరుగుతున్న విధానాలతో కాంగ్రెస్ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన బంధువులు కలిసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. సిదిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు నిల్వల కుంభకోణం అంటూ సింగరేణి అధికారిక వెబ్ సైట్ లో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రశ్నించడంతో 26 లక్షల మెట్రిక్ టన్నులుగా సింగరేణి సంస్థ మార్పు చేసారని తెలిపారు. రోజుకు 40వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గిస్తూ లెక్కల్లో గోల్ మాల్ జరిగిందని హరీష్ రావు ఆరోపణలు చేశారు. అడ్రియాల లాంగ్ వాల్ గనిలో 18 నెలలుగా బొగ్గు ఉత్పత్తి లేకపోయినా 16,9870 నిల్వలుగా నమోదు చేశారని, బొగ్గు ఉన్నది నిజమే అయితే విద్యుత్ కేంద్రాల్లో కొరత ఎందుకు అని ప్రశ్నించారు. మందమర్రి ఏరియాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు పేర్కొందం హాస్యాస్పదం అని విలేకరులు వెళ్ళి పరిశీలించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణిలో తగ్గిన బొగ్గు ఉత్పత్తి అంటూ సింగరేణి నిధులు వంద కోట్లతో సీఎం ఫుట్ బాల్ క్రీడా ఏమిటని ప్రశ్నించారు. 2023 ఎన్నికల్లో సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏవని అన్నారు. అవినీతి అనైతికత విధానాలతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి అంటూ బీఆర్ఎస్ పాలనలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగితే కాంగ్రెస్ పాలనలో 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని అన్నారు. రామగుండం ఉపరితల గని పై బొగ్గు నిలువలు చూపించడానికి మరో ఏరియా నుండి బొగ్గు తెచ్చి కుప్పలుగా పోస్తున్న వీడియో దృశ్యాలు ప్రదర్శించారు. టెండర్ల మార్చి కోట్ల రూపాయలు కొల్లగొట్టే ప్రణాళిక కాంగ్రెస్ పార్టీ వారు సిద్ధం చేసుకున్నారని అందుకే సింగరేణిలో మునుపెన్నడూ ఎన్నడు లేని విధంగా సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్ విధానం తెచ్చారని అన్నారు. జైపూర్ విద్యుత్ కేంద్రం నుండి భారత్ సరిదిద్దులో సింగరేణికి స్థలాన్ని కేటాయించడం వరకు అంత విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు..

# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

- ట్రాఫిక్ సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత
- సిఎం రేవంత్‌తో మేఘా కృష్ణారెడ్డి భేటీ
- అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్

**హైదరాబాద్, నీలగిరివార్త :**



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా ఎఐకి అనుసంధానించాలని సీఎం సూచించారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కాల్పుల కలకలం

- పోలీసులపై మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ దాడి
- ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై బుధవారం తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నారనే సమాచారంతో అతన్ని పట్టుకునేందుకు నల్లగొండ సీసీఎస్ పోలీసుల బృందం అక్కడకు వెళ్లింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని బొంగులూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 12 వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులపై తిరగబడి కత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతనిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నల్లగొండ సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి తలకు గాయమైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌కు చెందిన భూష్మి శ్రీకాంత్ చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండేవాడు. 2007లో అతడిని అరెస్టు చేసే క్రమంలో కానిస్టేబుల్ వేణుబాబును చంపి పారిపోయాడు. అప్పటి నుంచి 120కిపైగా పైగా నేరాలు చేశాడు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే అతనిపై సుమారు 300 వరకు కేసులు ఉన్నాయి. దీంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శ్రీకాంత్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నాడనే సమాచారం తెలియడంతో సీసీఎస్ పోలీసుల బృందం వెళ్లింది. బొంగులూరు ఎగ్జిట్ వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు శ్రీకాంత్ కత్తితో పోలీసులపై దాడికి దిగాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. తర్వాత నిందితుడి కాళ్లపై కాల్చారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం

**వరి బదులు ఆరుతడి పంటలపై సిఎం రేవంత్ సూచనలు**

**హైదరాబాద్, నీలగిరివార్త :**

నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నా య పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. తాజాగా సిఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవడం లేదని, అందువల్ల రైతులు ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలని కోరారు. వరికి అస వరమైన నీరు లభించనప్పుడు, ఆరుతడి పంటలవైపు మళ్లాలని అన్నారు. దీంతో రైతులు కూడా ఈదిశగా ఆలోచన చేయాల్సి ఉంది. అదేపనిగా వరి పండించడం వల్ల కూడా రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ అవకాశాన్ని ఆసారగా తీసుకుని మార్పుకోసం ప్రయత్నిస్తే మంచిదే. ఎందుకంటే వర్షాలు పడతాయో లేదో తెలియడం లేదు. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో నారు వేసే పరిస్థితి లేదు. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సిఎం ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

మొదటిపేజీ తరువాయి..

చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షా సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీ

మొదటిపేజీ తరువాయి..

తీసుకురావడమే లక్ష్యమని, ఇప్పటికే రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. వీటి ద్వారా సుమారు 10 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఒకసారి ఎంఓయూ కుదిరిన తర్వాత ఆ ప్రాజెక్టు విజయవంతంగా అమలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్‌ను 2028 డిసెంబర్‌లోగా ప్రారంభించేలా చర్యలు కొనసాగుతున్నాయని, అమరావతిలో వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటింగ్ తయారీకి సంబంధించిన కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. హీరో సంస్థ మహిళా పోలీసులకు 63 వాహనాలను అందించడం అభినందనీయ మని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే 'పీ4' కార్యక్రమంలో హీరో సంస్థ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తూ, పరిశ్రమ ఉన్న ప్రాంతంలో సామాజిక అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక సీఈవోను నియమించాలని సూచించారు. మానవ వనరుల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి కీలకమని, లక్షలాది మంది యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురిపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్య్రం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ.200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ.19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా? ప్రెస్‌క్లబ్‌లోనా? జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా' అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# పశువులలో వ్యాధుల నివారణ ముందస్తు జాగ్రత్తలు అవసరం

దేవరకొండ నీలగిరి వార్త

వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధుల పట్ల పశుపోషకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలే వ్యాధుల నివారణకు కీలకమని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ జి.వి. రమేష్ పేర్కొన్నారు. దేవరకొండ మండలం పడమటి పంట్ల్యావత్ తండాలో బుధవారం నిర్వహించిన పశువైద్య శిబిరం మరియు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పశుపోషకులకు పలు సూచనలు చేశారు:వ్యాధి నివారణ ముఖ్యం: వ్యాధి సోకిన తర్వాత చికిత్స కంటే, సోకకముందే నివారణ చర్యలు చేపట్టడం ఉత్తమమని తెలిపారు. టీకా కార్యక్రమం: ముందస్తుగా టీకాలు వేయించుకోవడం ద్వారా పశువులకు వ్యాధులు సోకే అవకాశాలు తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. లంపే వైరస్ పట్ల జాగ్రత్త: ముఖ్యంగా మచ్చ చర్మ వ్యాధి దోమలు, ఈగలు, పేల ద్వారా ఒక పశువు నుండి మరొక పశువుకు వ్యాపిస్తుందని తెలిపారు.?పరిశుభ్రత: పశువుల పాకలను, కట్టివేసే స్థలాలను దోమలు రాకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.?ప్రమాదాలు: వర్షాకాలంలో అధిక జ్వరం, మేత తినకపోవడం, ఊపిరితిత్తుల సమస్యల వల్ల పశువులు ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో భాగంగా తండాలోని సుమారు 300 పశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి. నాగయ్య, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఎల్.ఎస్.ఏ.బి ఇ. అనిత, ఎన్. కవిత మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# లావణ్య పెయింటింగ్ హార్డ్వేర్ షాప్ ప్రారంభం

దేవరకొండ నీలగిరి వార్త

వినియోగదారులకు నమ్మకంతో పాటు సరసమైన ధరలకు వస్తువులు అందించి వ్యాపార అభివృద్ధిని కొనసాగించాలని దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజన్ అన్నారు. దేవరకొండ పట్టణంలో బుధవారం స్థానిక బస్టాండ్ సమీపాన లావణ్య పెయింటింగ్స్ హార్డ్వేర్ దుకాణం ప్రారంభోత్సవానికి విచ్చేసి మాట్లాడారు ఈ సందర్భంగా వ్యాపార అధినేత ఏలే జగదీష్ లావణ్యలను శాలువాతో ఘనంగా సన్మానించి వ్యాపార అభివృద్ధి కొనసాగించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘకాలంగా అనుభవంతో వ్యాపారాన్ని స్వశక్తితో ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు తనకున్న అనుభవం వ్యాపారాన్ని కొనసాగించడంలో విజయం సాధిస్తారని వినియోగదారులకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.



# పడమటిపల్లి జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు నారాయణ సింగ్‌కు ఘనంగా వీడ్కోలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు ఉపాధ్యాయునిగా సేవలందించి, విద్యార్థుల అభివృద్ధికి విశేష కృషి చేసిన నారాయణ సింగ్ పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఘనమైన వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎస్. చిన్యా నాయక్ ఎందుకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, నారాయణ సింగ్ కేవలం ఉపాధ్యాయునిగా మాత్రమే కాకుండా, గొప్ప సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని కొనియాడారు. విద్యార్థుల కోసం సొంత నిధులు వెచ్చించడమే కాకుండా, ప్రతి ఏటా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేయడం, బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించడం ఆయనలోని గొప్ప మనసుకి నిదర్శనమని అన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనలోనూ ఆయన ఎంతో సహకరించారని గుర్తుచేసుకున్నారు.?"కోపమంటే ఎరుగని, అందరినీ కలుపుకొనిపోయే నారాయణ ఎంగ్ వంటి గొప్ప ఉపాధ్యాయుడు పాఠశాల నుండి పదవీ విరమణ చేయడం బాధాకరమని, ఆయన లేని లోటు పాఠశాలకు తీరనిది," అని ఎస్. చిన్యా నాయక్ భావోద్వేగంతో పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కర్నాటి వాసుదేవ్, ఎం. అంజయ్య, ఆర్.వి. మనోహర్, ఆర్. లచ్చిరాం, ఎం. ప్రతాపరెడ్డి, పి. సాయిలు, పి. పద్మా రెడ్డి, బి. శివ, బి. మహేశ్వరి, డి. కరుణ, టి. సరిత, ఆర్. భాను, కలిముల్లా, రాఘవేందర్, సర్దార్ సింగ్, పల్లె నరసింహ, నాన్-టీచింగ్ సిబ్బందితో పాటు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని నారాయణ సింగ్‌ను ఘనంగా సన్మానించారు.



# డాక్టర్ విజయకుమార్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ

దేవరకొండ నీలగిరి వార్త

జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ సునీత దంపతులను బుధవారం ఘనంగా శాలువాలతో సన్మానించి డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం దేవరకొండ అధ్యక్షులు ఎన్ ఎన్ చారి, ప్రధాన కార్యదర్శి చోల్లేటి కుమారస్వామి లు మాట్లాడుతూ వైద్యులు దేవుళ్ళతో సమానమని వైద్యులు ప్రాణాలు పోసే దేవుళ్ళని అన్నారు. వైద్యుల దినోత్సవం రోజున వైద్యులను సన్మానించుకోవడం మన విధి అని తెలిపారు . ఇటీవల కాలంలో ఎందరో గుండె పోటుతో ఆసుపత్రికి వచ్చిన రోగులను చికిత్స అందించి ప్రాణాలు పోసిన డాక్టర్ విజయకుమార్ నిజంగా కలిగా దైవమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేపూరి భీష్మాచారి , బొడ్డు పల్లి వెంకట ఆచారి, బొడ్డుపల్లి భీష్మాచారి, పోతులూరి చారి, వింజమూరి బ్రహ్మాచారి, కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులను సన్మానించిన పాత్రికేయులు

## డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి డాక్టర్ శంకర్ నాయక్ లకు సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

'నేషనల్ డాక్టర్స్ డే' (జాతీయ వైద్యుల దినోత్సవం) పురస్కరించుకుని, దేవరకొండకు చెందిన ప్రముఖ సీనియర్ వైద్యులు మరియు ఐఎంఏ అధ్యక్షులు చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ శంకర్ నాయకులను ని స్థానిక పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మునిని అంజన్ కుమార్ బత్తుల సురేష్ డాక్టర్ వేణుధర్ రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయనకు శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. సమాజానికి ఆయన అందిస్తున్న వైద్య సేవలను, అలాగే ప్రజాసేవలో ఆయన నిర్వహిస్తున్న బాధ్యతలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ?వైద్య వృత్తిలో ఎంతో అనుభవం ఉండి, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాణదాతలుగా నిలుస్తున్న వైద్యులందరికీ వారు ఈ సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.







# విలువలతో కూడిన ఉపాధ్యాయ వృత్తి సమాజానికి దిశానిర్దేశం చేస్తుంది: ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం, పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం సేవలందించి, పదవీ విరమణ పొందిన సీనియర్ ఉపాధ్యాయులు నారాయణ సింగ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్గొండ జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి , నారాయణ సింగ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, "సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిది. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన నారాయణ సింగ్, మధ్యతరగతి కుటుంబం నుండి ఎదిగి, తన కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూనే విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలిచారు," అని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనేది ఒక ప్రక్రియ మాత్రమేనని, పదవీ విరమణ పొందినంత మాత్రాన బాధ్యత ముగిసిపోదని, రిటైర్మెంట్ తర్వాత కూడా పేద విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉంటూ సామాజిక సేవలలో కొనసాగాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్న నాయక్ మాట్లాడుతూ, నారాయణ సింగ్ పాఠశాల అభివృద్ధిలో చూపిన చొరవను, వారి నిబద్ధతను గుర్తుచేసుకుంటూ, వారు పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నారాయణ సింగ్ బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పడమటిపల్లి సర్పంచ్ పల్ల శ్రీకాంత్ రెడ్డి ఎంఈఓ మాతృనాయక్, (ఏఏపిసి) అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పల్లె వెంకటమ్మ, పల్లె నరసింహ, దేవరకొండ మాజీ ఎంపీపీ పల్ల నర్సింహారెడ్డి, పిఆర్టియు క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కాలం నారాయణరెడ్డి పిఆర్టియు రాష్ట్ర నాయకులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన చెవిటి వెంకన్న యాదవ్

మద్దిరాల నీలగిరి వార్త జూలై 2

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం బుధవారం చేయడం జరిగినది మండల పరిధిలోని గోరంట్ల గ్రామానికి చెందిన జటంగి మల్లమ్మ భర్త మల్లయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శాసనసభ్యులు మందుల స్వామేలు నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించి సొంత ఇంటి కల సహకారం చేస్తున్నారని తెలిపారు ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి ఆశ్రయం కల్పిస్తుందని అన్నారు నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి అజయ్ కుమార్ గోరంట్ల గ్రామ సర్పంచ్ అంగిరేకుల రామ్మూర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడి కుమార్ యాదవ్ సంగం సాగర్ తాళ్లపల్లి లింగయ్య భక్తుల అశోక్ దామెర్ల సోమయ్య మైసయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చౌక ధరల దుకాణం ప్రారంభం

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 2**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో చౌక ధరల దుకాణం ప్రారంభించడం జరిగినది మండల పరిధిలోని చిన్న నెమల గ్రామంలో బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశాల మేరకు చౌకధరాల దుకాణం ప్రారంభించారు ఇంచార్జ్ డీలర్ గా కడియం సుమతిని నియమించడం జరిగినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న నేల గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులతో గౌరవప్రదంగా మసులుకుంటూ ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రేషన్ సరుకులను ఇస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు పచ్చిపాల వెంకన్న యాదవ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుతుబుద్దీన్ మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ మార్కెట్ కమిటీ మెంబర్ నజీర్ ఖాన్ గ్రామ సర్పంచ్ మక్కా వీరన్న ఉపసర్పంచ్ సుంచు మహేష్ వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి,పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని,ఎలక్ట్రిసిటీ,స్ట్రీట్ లైట్,గ్రీనరీ,త్రాగునీరు,పైలాన్ స్తూపం,సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని,అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు,మునిసిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,హౌసింగ్ పీడీ సిద్ధార్థ,హార్టికల్చర్ పిడి నాగయ్య,మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, తహసీల్దార్ కవిత,సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.







# వైద్యో నారాయణో హరిః

పి.హెచ్.సి.లింగగిరి లో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆరోగ్య కేంద్ర సిబ్బంది బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ మాట్లాడుతూ "వైద్యో నారాయణో హరిః" అనే సూక్తికి అనుగుణంగా రోగులను నయం చేసి ప్రాణాలను కాపాడే వైద్యుడు భగవంతుని స్వరూపంతో సమానమని అన్నారు.వైద్య వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదని,మానవ సేవకు అంకితమైన గొప్ప బాధ్యత అని అన్నారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ,వారి ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు పగలు,రాత్రి అంకితభావంతో శ్రమిస్తున్నారని కొనియాడారు.జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవలందిస్తున్న వైద్యులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారి పద్మ,నర్సింగ్ అధికారులు మరియమ్మ,శివకుమార్,ఫార్మసీ అధికారి సంతోషి,ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డుల సమస్యలపై సమీక్ష సమావేశం విజయవంతం

పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ,సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో అత్యంత ప్రాధాన్యత కలిగిన సమీక్ష సమావేశం జరిగింది. పురపాలక సంఘం కార్యాలయం ద్వారా జారీ చేసిన నోటీసు మేరకు,తేది: 01.07.2026 బుధవారం సాయంత్రం 4:00 గంటలకు ఈ సమావేశం ఏర్పాటు జరిగింది.హుజూర్ నగర్ పట్టణంలోని అన్ని వార్డుల కౌన్సిలర్లకు ముందుగానే సమాచారం అందించబడి,వారి వారి వార్డులలో నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి సమావేశానికి హాజరు కావాలని సూచించబడినది.ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న రోజువారీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే.ముఖ్యంగా ప్రతి ఇంటికి అవసరమైన త్రాగు నీటి సరఫరా,రాత్రి సమయాల్లో ప్రజల భద్రతకు ఉపయోగపడే వీధి దీపాల నిర్వహణ, మురుగు కాలువలు,రోడ్లు,పారిశుద్ధ్యం వంటి ఇతర ప్రధాన సమస్యలపై లోతైన చర్చ జరిగినది. సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చడమే మన ప్రథమ కర్తవ్యమని,వర్షాకాలం ఆరంభం కానున్న నేపథ్యంలో వార్డులలో ఎక్కడా నీరు నిలవకుండా,వీధి దీపాలు ఆరిపోకుండా,త్రాగునీటికి ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును సానుకూలంగా స్వీకరించి, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.వార్డులలో ఉన్న సమస్యలను కౌన్సిలర్లు నేరుగా చైర్మన్ దృష్టికి తీసుకురాగా వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అందరి సహకారంతో హుజూర్ నగర్ ను మరింత అభివృద్ధి చేసి,ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే తమ లక్ష్యమని చైర్మన్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కత్తి సతీష్ కుమార్,వైస్ చైర్మన్ తస్నీరు మల్లికార్జున్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్,విద్యుత్ శాఖ ఏఈ రాం ప్రసాద్,అంతటి రాజశేఖర్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు,వార్డు నాయకులు పాల్గొన్నారు.





# డాక్టర్స్ డే సందర్భంగా ఘనంగా సన్మానం

వైద్యుల సేవలను కొనియాడిన లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర

**దేవరకొండ నీలగిరి వార్త**

జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా దేవరకొండ పట్టణంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి డాక్టర్ రజిత రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. సమాజానికి వారు అందిస్తున్న విశిష్ట వైద్య సేవలను గుర్తించి, క్లబ్ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

?ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వనం మానెమ్మ అధ్యక్షత వహించగా, కార్యదర్శి సింగిశెట్టి జ్యోత్స్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ముఖ్య అతిథులుగా జోన్ చైర్‌పర్సన్ గాజుల ఉషారాణి చార్టర్ ప్రెసిడెంట్ , దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాణదాతలైన వైద్యుల సేవలు వెలకట్టలేనివని, నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్ వేణుధర్ రెడ్డి దంపతులు ఆదర్శప్రాయులని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పార్వతి, మధుబాల, చేరుపల్లి జయలక్ష్మి, గాజుల రాజేష్, వనం బిక్షమయ్య తదితరులు పాల్గొని వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.




# ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లు జరగకూడదు

క్షేత్రస్థాయిలో ప్రత్యేక సవరణ పనులను పరిశీలించిన కలెక్టర్ బడుగు చంద్రశేఖర్

అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని బీఎల్‌వోలకు ఆదేశం

**గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 1:**

ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-- 2026) కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంతో పాటు వెల్మకన్నె గ్రామంలో ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, బీఎల్‌వోలు సేకరిస్తున్న ఓటర్ల వివరాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.సర్వేలో నమోదు చేస్తున్న ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాలో నుంచి మిస్ కాకుండా ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి పూర్తి సమాచారం సేకరించాలని బీఎల్‌వోలకు ఆదేశించారు.18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులందరినీ కొత్త ఓటర్లుగా నమోదు చేయాలని, పేరు, చిరునామా, వయస్సు, లింగం తదితర వివరాల్లో ఉన్న తప్పులను వెంటనే సవరించాలని చెప్పారు. అలాగే మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనర్హులైన వారి పేర్లను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా నుంచి తొలగించాలని సూచించారు.ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని, ప్రతి బీఎల్‌వో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రజలు కూడా తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైతే పేరు చేర్పు, సవరణ లేదా తొలగింపుల కోసం నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ తనిఖీల్లో ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో హిమబిందు, ఆర్ఐ శ్రీజన్, జూనియర్ అసిస్టెంట్లు నరసింహ, ఆంజనేయులు, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
?



# బావపై హత్యాయత్నం చేసిన బావమరిది అరెస్ట్

**కొత్తపల్లి మండలం జూలై 01నీలగిరి వార్త,**

స్థల వివాదం నేపథ్యంలో బావపై హత్యాయత్నానికి పాల్పడిన బావమరిదిని కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్శేడు గ్రామానికి చెందిన వేదులాపురం శంకర్, అతని బావమరిది కలికోట సంతోష్ కుమార్ మధ్య స్థలం విషయంలో గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. సోమవారం సంతోష్ అన్నదమ్ములకు చెందిన స్థలం పంపకాల విషయమై శంకర్ ఎలగందులకు వెళ్లగా, పాత కక్షలతో సంతోష్ కుమార్ ద్విచక్రవాహనంపై వెళ్తున్న శంకర్‌ను కారుతో ఢీకొట్టాడు. ఈ ఘటనలో శంకర్ గాయపడగా, బాధితుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులోని నిందితుడు కలికోట సంతోష్ కుమార్‌ను బుధవారం చింతకుంట ఎక్స్ రోడ్ వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

# ఎస్ఐఆర్ డోర్ టు డోర్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి:నీలగిరి వార్త,**

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో పోలింగ్ బూత్115 లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ డోర్ టు డోర్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, బీఎల్ఓ సురేష్ కుమార్, వివిధ పార్టీలకు చెందిన బి ఎల్ ఎ పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర సవరణలు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను ప్రజలకు అందజేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖానాపురం ప్రవీణ్ కుమార్ 22వ వార్డు కౌన్సిలర్ మాధవి.సుజాత.మాజీ కౌన్సిలర్ హిమబిందు. యాదగిరి. తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు సాంకేతిక విద్యా అందేలా లక్ష్యంతో పని చేస్తాం





**మునుగోడు జడ్పీ ఉన్నత పాఠశాలకు 20 కంప్యూటర్లను అందజేస్తాం**

**స్వాతంత్ర్య దినోత్సవం లోపు కంప్యూటర్ ల్యాబ్‌ను ఆధునీకరిస్తాం: ఇ.ఎల్.వి. భాస్కర్**

**మునుగోడు, నీలగిరి వార్త ప్రతినిధి, జులై 1:**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా అత్యాధునిక సాంకేతిక విద్యను అందిపుచ్చుకునేలా అన్ని వసతులు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఇ.ఎల్.వి. భాస్కర్ తెలిపారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన భాస్కర్, విద్యార్థులకు నాణ్యమైన డిజిటల్ విద్య అందించేందుకు ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ తరఫున 20 కంప్యూటర్లను అందజేస్తామని ప్రకటించారు. రాబోయే స్వాతంత్ర్య దినోత్సవం లోపు ఈ కంప్యూటర్లను పాఠశాలకు అందజేసి ల్యాబ్‌ను మరింత ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, అందుకే తమ ఫౌండేషన్ విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఇ.ఎల్.వి. భాస్కర్ చేసిన ప్రకటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కంప్యూటర్లు అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యత పెరిగి, కంప్యూటర్ నైపుణ్యాలు మెరుగుపడటంతో పాటు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# ఓటర్ జాబితాలపై బూత్ స్థాయి సమావేశం

**ఎస్ ఐ ఆర్ కార్యక్రమం వేగవంతం.**

**నెలలోపు ఓటర్ లిస్టుల పంపిణీ పూర్తి చేయాలి**

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడుమెట్ అంబేద్కర్ భవన్‌లో 184 బలరాం నగర్ పరిధిలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డీఎల్ఓ సూపర్వైజర్ కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ దరఖాస్తుల ప్రక్రియ, ఇంటింటి సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ వో లు, బి ఎల్ ఎ లు సమన్వయంతో పనిచేసి నెలలోపు ఓటర్ లిస్టుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బూత్ నంబర్లు 136 నుంచి 144 వరకు ఉన్న అధికారులు, వివిధ పార్టీల బి ఎల్ ఎ లు పాల్గొన్న ఈ సమావేశంలో ఇప్పటివరకు 300 నుంచి 400 వరకు ఓటర్ దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి కూడా మంచి సహకారం లభిస్తోందని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో బి ఎల్ వో లు, బి ఎల్ ఎ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు గంగాదరి కృష్ణ, పి.ఎస్. శ్రీనివాస్, ఈ. గణేష్, జంగిలి శివకుమార్తుపాకుల హరి, కోటేష్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఏవీ లక్ష్మీపతి, శోభన్, శ్రీకాంత్, కిషోర్, శ్రీశైలం, బిజెపి నాయకులు మురళి, మాధఎ తదితరులు పాల్గొన్నారు.









**ఎస్ ఐ ఆర్ కార్యక్రమం వేగవంతం.**

**నెలలోపు ఓటర్ లిస్టుల పంపిణీ పూర్తి చేయాలి**

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడుమెట్ అంబేద్కర్ భవన్‌లో 184 బలరాం నగర్ పరిధిలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డీఎల్ఓ సూపర్వైజర్ కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఓటర్ దరఖాస్తుల ప్రక్రియ, ఇంటింటి సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ వో లు, బి ఎల్ ఎ లు సమన్వయంతో పనిచేసి నెలలోపు ఓటర్ లిస్టుల పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. జూన్ 25 నుంచి ప్రారంభమైన కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బూత్ నంబర్లు 136 నుంచి 144 వరకు ఉన్న అధికారులు, వివిధ పార్టీల బి ఎల్ ఎ లు పాల్గొన్న ఈ సమావేశంలో ఇప్పటివరకు 300 నుంచి 400 వరకు ఓటర్ దరఖాస్తు ఫారాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి కూడా మంచి సహకారం లభిస్తోందని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో బి ఎల్ వో లు, బి ఎల్ ఎ లతో పాటు బీఆర్ఎస్ నాయకులు గంగాదరి కృష్ణ, పి.ఎస్. శ్రీనివాస్, ఈ. గణేష్, జంగిలి శివకుమార్తుపాకుల హరి, కోటేష్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఏవీ లక్ష్మీపతి, శోభన్, శ్రీకాంత్, కిషోర్, శ్రీశైలం, బిజెపి నాయకులు మురళి, మాధఎ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా

**డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ని నియమించడం అభినందనీయం..**

**స్పెక్టరా లాబ్స్ అధినేత యువ పారిశ్రామిక వేత్త తౌర్ర విష్ణు**

**పారిశ్రామిక వేత్తలకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్:**



మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుంట అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి అంతర్జాతీయ ఫార్మా రంగంలో ఎన్నో విజయాలు స్వంతం చేసుకున్న పాలమూరు ముద్దుబిడ్డ , ఫార్మ దిగ్గజం , ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది . నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే గొప్ప మానవతావాది డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని యాదాద్రి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి కుత్బుల్లాపూర్ కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తౌర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ఎంతో కష్టపడి ఎదిగిన వ్యక్తుల్లో ఒకరని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆయన మాలాంటి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు . డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ప్రత్యక్షంగా 20 వేలకు పై చిలుకు మందికి , పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప వ్యక్తి అని గతంలో రెడ్డీస్ ల్యాబ్ లో వారితో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు . యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , కొండా సురేఖ కి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . యాదాద్రి దేవస్థానానికి ధర్మకర్తలుగా నియామకం అయిన అందరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు .డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి సారధ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం లెక్క యాదాద్రి దేవస్థానం కూడా అంతే స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .



# కొండాపూర్‌లో నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం.

**మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ పర్యవేక్షణ..**

**కొండాపూర్ నీలగిరి వార్త :**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్‌లో కొనసాగుతున్న నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల నిర్మాణ పనులను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో పాత డ్రైనేజీ లైన్లు దెబ్బతినడంతో గత కొంతకాలంగా డ్రైనేజీ నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు హమీద్ పటేల్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఆయన హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్) అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి సమస్యను పరిశీలించారు. అనంతరం పాత డ్రైనేజీ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్ల ప్రతిపాదనను సిద్ధం చేసి అధికారుల ద్వారా మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, డాక్టర్ రమేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, మంగమ్మ, శ్రీనివాస్ రెడ్డి, అబేద్ అలీ, సంపత్, శేఖర్, రాము, చందు తదితరులు పాల్గొన్నారు.



# రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ లో మరిన్ని చేరికలు - వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రానున్న రోజుల్లో టిఆర్ఎస్ పార్టీలోకి మరిన్ని చేరికలుంటాయని నియోజకవర్గం సీనియర్ నాయులు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ తెలిపారు. బుధవారం రోజు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ కు చెందిన వివిధ పార్టీ ల నుండి తెలంగాణ ఉద్యమ కారుడు షేక్ అస్లాం సమక్షంలో దాదాపు 25 మంది బుధవారం బుధవారం రోజు తెలంగాణ రక్షణ సేన పార్టీ లో చేశారు.. చేరినవారందరికి వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ తెలంగాణ రక్షణ సేన కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి లో తెలంగాణ రక్షణ సేన పార్టీ కి అందరూ మద్దతుగా నిలవాలని, రానున్న రోజుల్లో పార్టీ పటిష్టత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో లావణ్య బండారి, విష్ణు చారి, సందీప్ లు జాయిన్ అయ్యినవారు మహేష్, ప్రదీప్, రాజశేఖర్, రాజు, వజీర్, కుమార్, శ్రీనివాస్, రాజ్, సతీష్, రంగా, షేక్ వలి, హగంరాజు, బాల, తేజ, జిలాని, మురళి, రాకేష్, సలాం, మధు, వర్మ సంతోష్ లు పాల్గొన్నారు.



# వరంగల్ అపోలో రీచ్ NSR ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం

**హుజురాబాద్ టౌన్, జూలై 01నీలగిరి వార్త**

గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో వరంగల్‌లోని అపోలో రీచ్ NSR హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్డియాలజీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించనున్నారు. జూలై 2 నుండి 4వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆసుపత్రి ప్రాంగణంలో ఈ ప్రత్యేక శిబిరం కొనసాగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఽప్రముఖ నిపుణుడి పర్యవేక్షణలో పరీక్షలు ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో ప్రముఖ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం. ఫణీంద్ర పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. గుండె జబ్బుల లక్షణాలతో బాధపడుతున్న వారికి అవసరమైన విలువైన వైద్య సలహాలు, సూచనలు అందించనున్నారు. శిబిరానికి వచ్చే బాధితులకు ఉచిత కన్సల్టేషన్‌తో పాటు, ఈసీజీ (ECG), 2D ఎకో (2D Echo) పరీక్షలను కూడా పూర్తిగా ఉచితంగా చేయనున్నారు. పరీక్షలపై 50 శాతం రాయితీ క్యాంప్‌లో స్క్రీనింగ్ అనంతరం వైద్యుల సూచన మేరకు తదుపరి ఇతర పరీక్షలు అవసరమైన వారికి ఫీజులో 50 శాతం వరకు ప్రత్యేక రాయితీ కల్పించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. జూలై 2 నుండి 4వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు వరంగల్ ఆరేపల్లి కొత్తపేట క్రాస్ రోడ్స్‌లోని అపోలో రీచ్ NS= ఆసుపత్రిలో ఈ శిబిరం జరుగుతుంది. గుండె నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండె దడ, అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి వర్గాలు కోరాయి. ఇతర వివరాలు, ముందస్తు నమోదు కోసం 9459875555 నంబరులో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# కొత్తూరు మున్సిపల్ కమిషనర్ గా సాహితి రెడ్డి భాధ్యతల స్వీకారణ.

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

రంగా రెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఏ. సాహితి రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులతో సమావేశమై, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు.పట్టణ అభివృద్ధి,పారిశుధ్యం,తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శక పరిపాలన అందించడం తన ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు.



# వట్టి మీనాపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరడమ్మ భూ లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాత్మన

గ్రామ సర్పంచ్. మానెమ్మ రామ్ రెడ్డి

ముఖ్య అతిథిగా పాల్గొన్న. మాజీ శాసనసభ్యులు. కే ఎస్ రత్నం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల కేంద్రంలోని వట్టిమీద పల్లి గ్రామంలో ఘనంగా ఊరడమ్మ భూ లక్ష్మమ్మ విగ్రహ ప్రతిష్టాత్మకము ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కే.ఎస్.రత్నం పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ నవాబుపేట్ మండలానికి మొదటి కడప వట్టిమీనపల్లి ఉంటుందని మండలానికి రావాలంటే వట్టి మినపల్లి గ్రామాన్ని దాటి రావాలని ఆయన హర్ష వ్యక్తం చేశారు. గ్రామానికి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎంపీఎన్ఆర్ఇజిఎస్ నిధుల కింద పది లక్షలతో సిసి రోడ్ల పనులు చేయించడం జరిగిందని అదేవిధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీని కూడా వేయిస్తానని వట్టిమినపల్లి మెయిన్ రోడ్డు ను ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృషితో సిసి రోడ్డు వేయడానికి ప్రయత్నం చేస్తానని దానికి సంబంధించి గ్రామ సర్పంచి గ్రామస్తులు అందరు కలిసి రాతపూర్వకంగా ఒక వినతిపత్రం ఇస్తే నిధులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు గ్రామంలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా కలిసికట్టుగా ఉంటారని ఆయన తెలియజేశారు అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆయన తెలిపారు కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు చంద్రకాంత్,, రాష్ట్ర ఐటీ సెల్ జైంట్ కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బ్యాగరీ గాలయ్య, మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి, రత్నం, లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, రాజేందర్,సీనియర్ బిజెపి పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# అత్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన చేవెళ్ల శాసనసభ్యులు. కాలే యాదయ్య

## గ్రామంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లుతో కల నెరవేరుతుంది. గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి





గ్రామంలో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లుతో కల నెరవేరుతుంది. గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి


**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబు పెట్ మండల పరిధిలోని అత్తాపూర్ గ్రామంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని. చాకలి పద్మమ్మ మామయ్య నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహప్రవేశం చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఒక్కొక్క ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయని ప్రభుత్వం అందిస్తుందని గతంలో ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు కోసం ఎదురుచూసిన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కిరణంగా నిలిచిందని పేర్కొన్నారు

**అత్తాపూర్ గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో లబ్ధిదారులకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మోడల్ ఇండ్లకు ఏమాత్రం తీసుకొని విధంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో కేవలం గృహ నిర్మాణమే కాకుండా గ్రామాల్లో రహదారి త్రాగునీటి సమస్యలు విద్యుత్ డ్రైనేజీ తదితర అభివృద్ధి కార్యక్రమాలను శరవేగంగా చేయడానికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పులేందర్. గ్రామ వార్డు సభ్యులు, ఏఎంసి డైరెక్టర్ ఖదీర్,,పరమేశ్వర్ చారి,మాణిక్యం, అమరేందర్ రెడ్డి, శ్రీరాములు, గోపాల్ రాజేందర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఐదు ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించిన యూరోగ్రిప్ టైర్స్.





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

యూరో గ్రిప్ టైర్స్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్‌కు చెందిన భారతదేశ ప్రముఖ ద్విచక్ర మరియు త్రిచక్ర వాహన టైర్ బ్రాండ్, తెలంగాణలోని హైదరాబాద్‌లో ఐదు కొత్త ప్రత్యేక రిటైల్ దుకాణాలను ప్రారంభించినట్లు ఈ రోజు ప్రకటించింది . వీటిలో మూడు స్టోర్లను హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ పి సి ఎల్) సహకారంతో వారి వ్యాపార భాగస్వామి ద్వారా ఫ్రాంచైజీ చేయబడ్డాయి. ఈ నూతన స్టోర్ల ప్రారంభం, భారతదేశవ్యాప్తంగా యూరోగ్రిప్ టైర్స్ తన రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తున్నట్లు సూచిస్తోంది. వీటి ద్వారా సంస్థ తన మార్కెట్ ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, కస్టమర్లకు సమగ్ర టైర్, ద్విచక్ర వాహన సంరక్షణ సేవలను ఒకే చోట అందించాలనే తన నిబద్ధతను మరోసారి చాటుతోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోనీ కొండాపూర్ కూన్ హ్యుందాయ్ షోరూమ్ ప్రక్కన ఈ స్టోర్‌ను మిస్టర్. సిల్వియో మొంటానారి, డిజైన్ హెడ్, యూరోగ్రిప్--మిలాన్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మిస్టర్ టి.కె.రవి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, టీవీఎస్ శ్రీచక్ర లిమిటెడ్ మాట్లాడుతూ అధిక నాణ్యత గల ప్రోడక్టులు, సేవలను మా కస్టమర్లకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మేము ముందుకు సాగుతున్నాము. హైదరాబాద్‌లో ఈ ఐదు ప్రత్యేక రిటైల్ దుకాణాల ప్రారంభం మా విస్తరణ ప్రయాణంలో మరో కీలక మైలురాయిగా నిలుస్తోంది. ద్విచక్ర వాహనాల వినియోగం అధికంగా ఉన్న హైదరాబాద్, యూరోగ్రిప్ టైర్స్‌కు అత్యంత ప్రాధాన్య మార్కెట్లలో ఒకటి. ఈ కొత్త దుకాణాల ద్వారా, రైడర్లు నిపుణుల మద్దతు మరియు సేవలతో పాటు మా పూర్తి టైర్ పోర్ట్ఫోలియోను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయవచ్చు అని తెలిపారు.కొత్తగా ప్రారంభించిన ఈ దుకాణాల్లో యూరోగ్రిప్ టైర్స్‌కు చెందిన పూర్తి స్థాయి ప్రోడక్టుల శ్రేణి వివిధ నమూనాలు, సైజుల్లో అందుబాటులో ఉంటుంది. అలాగే, విభిన్న రకాల ద్విచక్ర వాహనాలకు అనుకూలంగా రూపొందించిన ట్యూబ్‌ల విస్తృత శ్రేణి కూడా కస్టమర్లకు లభిస్తుంది. స్కూటర్లు, కమ్యూటర్ మోటార్‌సైకిళ్లు, మిడ్-రేంజ్ పెర్ఫార్మెన్స్ బైకులు, అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిళ్లు, సూపర్‌బైకులు వంటి వివిధ వాహన విభాగాల అవసరాలను తీర్చే ఉత్పత్తులను ఒకే చోట అందించడం ఈ ప్రత్యేక రిటైల్ దుకాణాల ప్రధాన లక్ష్యం. ప్రోడక్టు శ్రేణితో పాటు, ఈ ప్రత్యేక రిటైల్ దుకాణాలు ప్రొఫెషనల్ టైర్ ఫిట్‌మెంట్, టైర్ నిర్వహణ సేవలు, పంక్చర్ మరమ్మతులు, గాలి ఒత్తిడి (ఎయిర్ ప్రెజర్) తనిఖీలు వంటి సేవలు ఉన్నాయి. అవుట్లెట్లు కస్టమర్లకు వారంటీ-సంబంధిత ప్రశ్నలతో కూడా సహాయపడతాయి, ఇది సజావు మరియు నమ్మదగిన యాజమాన్య అనుభవాన్ని నిర్ధారిస్తుంది.కస్టమర్లకు స్థిరమైన, విశ్వసనీయ సేవా అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా, భారతదేశంలోని కీలక మార్కెట్లలో తన బ్రాండెడ్ రిటైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ విస్తరణ చేపట్టినట్లు కంపెనీ తెలిపింది. హైదరాబాద్, పానిపట్, బహ్రాయిచ్, లూధియానా, ఢిల్లీ మరియు అలప్పుజాలో ఇటీవల ప్రారంభించిన కొత్త దుకాణాలతో పాటు, యూరోగ్రిప్ టైర్స్ ఇప్పటికే చెన్నై, మైసూరు, పాట్నా, ఫరూఖాబాద్, అహ్మదాబాద్ మరియు రాజ్‌కోట్ నగరాల్లో కూడా రిటైల్ ఎక్స్‌పీరియన్స్ దుకాణాలను నిర్వహిస్తోంది. కొత్త స్టోర్లు కూన్ హ్యుందాయ్ షో రూమ్ పక్కన కొండాపూర్ లతోపాటుగా నగరం లోనీ ఈస్ట్ మారేడు పల్లి, ఎల్ బి నగర్ చింతల కుంట, శేరిలింగంపల్లి గోపనపల్లిలో, గుల్ మోహర్ పార్క్ కాలనీలో మీ సేవలకై సిద్ధం గా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియ జేశారు.

# ఐదేళ్ల క్రితం తప్పిపోయిన మహిళ, బాలుడిని సురక్షితంగా రక్షించిన వికారాబాద్ పోలీస్!

అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన

జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**





బాలల సంరక్షణ, హక్కుల రక్షణే ధ్యేయంగా జూలై 1 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా "ఆపరేషన్ ముస్కాన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ.స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. ఈ ఆపరేషన్ ప్రారంభం రోజే వికారాబాద్ పోలీసులు పట్టుదలతో శ్రమించి, సరిహద్దులు దాటి మరీ ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఒక క్లిష్టమైన 'మహిళ, బాలుడి మిస్సింగ్' కేసును ఛేదించి ముస్కాన్ కార్యక్రమానికి అత్యుత్తమ ఆరంభాన్ని ఇచ్చారు.గత 2020 సంవత్సరంలో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ, చిన్నారి బాలుడు అదృశ్యమయ్యారు. ఎలాంటి ఆనవాళ్లు లభించకపోవడంతో ఇది "లాంగ్ పెండింగ్" కేసుగా మిగిలిపోయింది. ఇటీవల ఎస్పీ ఆదేశాలతో నవాబ్‌పేట్ పోలీసులు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను (కాల్ డేటా, ఆధార్ లింక్‌లు) క్షుణ్ణంగా విశ్లేషించారు.లభించిన ఆధారాలతో వికారాబాద్ డిఎస్‌పి అంజయ్య గారి పర్యవేక్షణలో మోమిన్‌పేట్ సిఐ, జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి ల యొక్క సూచనల మేరకు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్‌లోని మునగపాక పోలీస్ స్టేషన్ పరిధికి చేరుకుని, సుదీర్ఘ గాలింపు చర్యల అనంతరం ఆ మహిళను, బాలుడిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.టెక్నాలజీని వాడుకుని చాకచక్యంగా ఈ కేసును ఛేదించిన మోమిన్‌పేట్ సిఐ జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి, సిబ్బంది సాయి కుమార్, మహేందర్ గౌడ్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఇట్టి సంధార్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ "మహిళలు, పిల్లల భద్రత విషయంలో వికారాబాద్ పోలీస్ శాఖ ఎప్పుడూ రాజీ పడదు. ఈ రోజు నుండి ప్రారంభమైన 'ఆపరేషన్ ముస్కాన్-౹××' లో భాగంగా తప్పిపోయిన, భిక్షాటన చేస్తున్న మరియు బాల కార్మికులుగా మారిన పిల్లలను రక్షించి వారి కుటుంబాలకు అప్పగించడమే మా ప్రాధాన్యత. దీనికోసం సబ్ డివిజన్ల వారీగా పోలీస్ అధికారులు సంబంధిత అధికారులతో కలసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి వికారాబాద్ జిల్లాను "బాల కార్మిక రహిత" జిల్లాగా మార్చాలి" అని జిల్లా ఎస్పీ. స్నేహ మెహ్రా, ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే.

## సందర్భంగా మహాసభ కార్యాలయంలో డాక్టర్స్ విభాగం చైర్మన్ గుండా రవీందర్ ఆధ్వర్యంలో .

## డాక్టర్స్ కు సన్మానశీ కార్యక్రమం.

రంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరంలో డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ అనేక సేవా కార్యక్రమాలతో పాటు అన్ని రంగాల్లో పనిచేసే ఆర్యవైశ్యుల గుర్తించి వారితోపాటు అన్ని రంగాల్లో ప్రముఖులందరూ కూడా ప్రోత్సాహకంగా సన్మానం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు వాడితో పాటు సమాజంలో ఉండబడే అన్ని వర్గాల ప్రజల కోసం కూడా అన్నదానాలు హెల్త్ క్యాంప్స్ జాబ్ మేళాలు మహిళా దినోత్సవం ఆర్యవైశ్య విద్యార్థులని సన్మాన కార్యక్రమాలు వేద ఆర్యవైశ్యులకు అన్ని రంగాల్లో సహాయ శాఖ లభించడం జరుగుతుందన్నారు దేవుడు లాంటి డాక్టర్లను సన్మానం చేయడం మాకు గర్వకారణం చెప్పని వారు అన్నారు మేము ఎప్పుడు హెల్త్ క్యాంప్స్ ఏర్పాటు చేసిన ఆ క్యాంపులో డాక్టర్స్ అందించాలని వారు విజ్ఞప్తి చేశారు డాక్టర్ ప్రొఫెసర్ హనుమంతరావు డాక్టర్ సాంబమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ వారు ప్రతిసారి డాక్టర్స్ ను గుర్తించి సన్మాన కార్యక్రమం చేపట్టడం మహాసభ నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఎవరికి ఆరోగ్యపరమైన ఇబ్బందులు వచ్చినా తప్పకుండా మా వంతు సహకారం అందిస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి గందే శ్రీనివాస్ గుప్తా డాక్టర్ రాజు డాక్టర్ వెంకట్ నారాయణ డాక్టర్ సుజన్ డాక్టర్ సంపత్ సదానందం. డాక్టర్ శ్రీలత ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కోశాధికారి తాటిపల్లి రాజమణి. కూచన శివ పాటు తదితరు డాక్టర్లు పాల్గొన్నారు.





# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన.

## తేజావత్ వెంకన్నకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన.

## రంగసాయిపేట కాలనీస్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నె రవీందర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రంగశాయిపేట్ కాలనీస్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నె రవీందర్ నూతన కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంగశాయిపేట్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రక్రియలో పాల్గొన్న వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త



పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియ పురోగతిని పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి సవరణ ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి చేయాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వరకు పోరాటం ఆగదు.

## సిపిఐ,ఎంసిపిఐ(యు), సిపిఎం జిల్లా నేతలు భాషుమియా, పెద్దారపు రమేష్ సింగారపు బాబు.

## వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు పోరాటం ఆగదని సిపిఐ ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శులు ఎండి బాష్మియా పెద్దారపు రమేష్ సిపిఎం జిల్లా నాయకుడు సింగారపు బాబు హెచ్చరించారు .బుధవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను రక్షించి గుడిసె వాసులకు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న క్రయవిక్రయాలు జరుపుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం పేదలు నిలువ నీడ కోసం 40,50,60 గజాలలో గుడిసెలు వేసుకుంటే మాత్రం కేసులు పెట్టి నిర్బంధాలను ప్రయోగించి గుడిసెలను తొలగించి నిరాశ్రయులు చేస్తున్నారని ఎంతవరకు సమంజసమని అన్నారు. గత ప్రభుత్వం స్వరాష్ట్రం ఏర్పడితే పేదలందరికీ కూడు గూడు నీడ ఏర్పడుతుందని ఆశలు కల్పించి అమలు చేయడం లేదని ఆ ప్రభుత్వాన్ని ఓడించి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే గత ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వం కూడా పేదలపై జులుం ప్రదర్శిస్తుందని ఇది అన్యాయం అన్నారు. ఇప్పటికైనా పేదలు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా డిఆర్ఓ శ్రీమతి విజయలక్ష్మి గారి ద్వారా కలెక్టర్కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఎంసిపిఐ(యు), న్యూడెమోక్రసీ, లిబరేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు చింతమల్ల రంగయ్య మాలోత్ సాగర్ గంగుల దయాకర్ అక్కనపెల్లి యాదగిరి రాచర్ల బాలరాజునర్ర ప్రతాప్ కన్నం వెంకన్న ముక్కెర రామస్వామి దండు లక్ష్మణ్ కనకం సంధ్య సాంబమూర్తి నలిగంటి రత్నమాల ఆరూరి కుమార్ గణిపాక ఓదేలు నరసయ్య తదితరులతోపాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.




# వరంగల్ లో చిన్న హనుమాన్ ఆలయం ధ్వంసం.

## సూర్జిత్ కాలనీలో ఘటన

## అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తుల దుశ్చర్య

## హనుమాన్ జెండా కట్టెలు, ఇటుకల నిర్మాణం ధ్వంసం

## నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ తూర్పు 22వ డివిజన్ పరిధిలోని సూర్జిత్ కాలనీలో ఇటుకలతో ఏర్పాటు చేసుకున్న చిన్న హనుమాన్ దేవాలయాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ ఏర్పాటు చేసిన హనుమాన్ జెండా కట్టెలతో పాటు ఇటుకలతో నిర్మించిన చిన్న హనుమాన్ గుడిని కూల్చివేశారు. ఉదయం ఈ విషయం గుర్తించిన స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే విచారణ చేపట్టి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

నీలగిరి వార్త కుత్బుల్లాపూర్

మేడ్చల్ జిల్లా రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయ మహిళా సంఘాల సభ్యులకు అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, సాధికారత మరియు ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయ సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు, సబ్సిడీపై ఆర్టీసీ బస్సుల కల్పన వంటి పథకాల ద్వారా వారి ఆర్థిక పురోగతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు రమణి, నిర్మల, మంజుల, కౌసల్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మధుసూదన్, రఘు రెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, బలరాం, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు .



# అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లయితే చర్యలు తప్పవని తెలిపిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బుధవారం జిల్లా కలెక్టర్ పరిగి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రము, ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. రైతులకు నష్టం జరగకుండా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఎస్ఆర్ఐ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త పడాలని కలెక్టర్ బిఎల్ఓ కు సూచించారు. ఓటరు జాబితాలో ఏవైనా మార్పులు ఉంటే సరి చేసుకునే విధంగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓ లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు, టోపీ కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తో పాటు ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ హరి ప్రియా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రజిత, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్ల మంజూరు పట్ల హర్షం

## సీఎం రేవంత్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్ చిత్రపటాలకు పాలాభిషేకం

## ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థులు బుధవారం వినూత్నంగా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నాయకులు మాట్లాడుతూ, కామారెడ్డి ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నిరంతరం ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. తాను చదువుకున్న ఈ పాఠశాల రాష్ట్రంలోనే ఆదర్శ విద్యాసంస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి, రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ నిధులతో పాఠశాలలో ఆధునిక తరగతి గదులు, మెరుగైన మౌలిక వసతులు, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించబడనున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. కామారెడ్డి అభివృద్ధిలో విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆ దిశగా మహమ్మద్ అలీ షబ్బీర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమానికి ఇలాంటి నిర్ణయాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు భరత్ (టింకు), షేక్ సుఫియాన్, డేవిడ్, అనిల్, నూతన్, సాయి, ప్రవీణ్ రెడ్డి, దిలీప్, శ్రీకాంత్, నవీన్, లడ్డు, అనిరుధ్, నరేష్. విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది చంద్రకాంత్ రెడ్డి (లైబ్రరీ చైర్మన్), ఐరేని సందీప్ (పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు -- కామారెడ్డి), భీమ్ రెడ్డి, భూమాని బాలరాజు, రెడ్యా నాయక్, రాజా గౌడ్, అజ్మత్., స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీసీ మాడ్యూళ్లపై సిబ్బందికి సంపూర్ణ అవగాహన ఉండాలి.

**బల్దియా కమిషనర్ టి. వెంకన్న.**

**విపత్కర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ణయాలకు ఐసీసీసీ కేంద్రం కీలకంగా పనిచేయాలి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటం)లో అందుబాటులో ఉన్న అన్ని మాడ్యూళ్ల పనితీరుపై సిబ్బందికి సంపూర్ణ అవగాహన ఉండాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న అన్నారు.విపత్కర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఐసీసీసీ కేంద్రం కీలక పాత్ర పోషించేలా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు.బుధవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఐసీసీసీ కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ కొనసాగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. కేంద్రంలోని వివిధ మాడ్యూళ్ల పనితీరు, వాటి వినియోగంపై అధికారులను అడిగి తెలుసుకుని, సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఐసీసీసీ నిర్వాహకులు కమిషనర్‌కు కేంద్రంలో అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను వివరించారు. ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ మాడ్యూల్, అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా రియల్‌టైమ్ ట్రాఫిక్‌కు అనుగుణంగా ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణ, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ , అధిక వేగంతో ప్రయాణించే వాహనాల గుర్తింపు, ట్రాఫిక్ రద్దీ విశ్లేషణ, ప్రమాదాలపై తక్షణ హెచ్చరికల వ్యవస్థల గురించి వివరించారు.అలాగే, సర్వైలెన్స్ అండ్ పబ్లిక్ సేఫ్టీ మాడ్యూల్ ద్వారా నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ప్రత్యక్ష ప్రసారాలు, కృత్రిమ మేధస్సు ఆధారిత వీడియో విశ్లేషణ, అనుమానాస్పద సంఘటనల గుర్తింపు, అత్యవసర హెచ్చరికల వ్యవస్థల



పనితీరును వివరించారు.యుటిలిటీ మేనేజ్‌మెంట్ మాడ్యూల్ ద్వారా తాగునీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, నీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ఆర్ఎఫ్ఐడీ ఆధారిత వాహన ట్రాకింగ్, స్మార్ట్ మొబిలిటీతో పాటు ఇతర సాంకేతిక మాడ్యూళ్ల వినియోగంపై కూడా కమిషనర్‌కు వివరించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ఐసీసీసీలోని ప్రతి మాడ్యూల్‌పై సిబ్బంది పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండటంతో పాటు ప్రతిరోజూ సాంకేతిక పరిజ్ఞానంపై తమ పరిజ్ఞానాన్ని నవీకరించుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, అత్యవసర పరిస్థితులు లేదా ఇతర విపత్కర సందర్భాల్లో ఐసీసీసీ కేంద్రం ద్వారా పరిస్థితులను సమర్థవంతంగా పర్యవేక్షించి, వేగంగా నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సిటీ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. రాజారెడ్డి, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా. రాజేష్, ఐటీ మేనేజర్ రమేష్, ఐసీసీసీ సిబ్బంది ఆదినారాయణ, శ్రీధర్, చందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న.

**వరంగల్ నూతన కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ఐపీఎస్ .**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అమ్మవారిని దర్శించుకున్న వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపీస్ . ఈ సందర్భంగా కమిషనర్ కి పూర్ణకుంభ స్వాగతం పలికారు పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఏసిపి సత్యనారాయణ, సీఐ సుజాత తదితరులు ఉన్నారు.



# గ్రూప్-2 సాధించిన పూర్వ విద్యార్థి పవన్ కళ్యాణ్‌కు ఘన సన్మానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థి, గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి ప్రస్తుతం ములుగు జిల్లా డిప్యూటీ తహసీల్దార్ (డిప్యూటీ ఎంఆర్ఓ)గా విధులు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి ఘనంగా సన్మానించారు. పవన్ కళ్యాణ్ 2017--2020 విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం కృషి, పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై ఇటీవల నిర్వహించిన తెలంగాణ గ్రూప్-2 పరీక్షలో ఉద్యోగం సాధించారు. అలాగే గ్రూప్-1 పరీక్షలో సైతం 420 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ, కళాశాల పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను అధిరోహించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ విజయం ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, లక్ష్యసాధనకు నిరంతర శ్రమ, క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అల్యూమినీ డైరెక్టర్ డాక్టర్ టి. నాగయ్య, అధ్యాపకులు డాక్టర్ చందర్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ గిరిప్రసాద్ పాల్గొని పవన్ కళ్యాణ్‌ను అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




# అర్బన్ పార్క్‌లో మొక్కలు నాటిన వైద్యులు,జర్నలిస్ట్ లు

**ఖమ్మం, నీలగిరి వార్త జూలై1**

వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) జిల్లా కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్, ఐఎంఏ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో బుధవారం జర్నలిస్టులు వైద్యులు కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రెహనా బేగం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ప్రముఖ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రాజకుమారి, అటీయూడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంతోటి శ్రీనివాసులతో కలిసి అర్బన్ పార్క్‌లో పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజానికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ప్రకృతి ఆరోగ్యంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కోటి మొక్కల ప్రదాత పద్మశ్రీ వనజీవి రామయ్య పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం, ఆయన జన్మదినం సందర్భంగా అందరం కలసి ఇక్కడ మొక్కలు నాటడం ఎంతో గర్వంగా ఉం?దని అన్నారు. మానవాళి మనుగడకు ఆక్సిజన్ అందించే చెట్లను నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్



అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు అమరబోయిన ఉపేందర్, చెరుకుమల్లి సతీష్,జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, కప్పల మధు గౌడ్, మీరా, ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప చౌదరి, స్వాతి, రమాదేవి, ప్రజా జ్యోతి విలేకరులు, పి.శ్రీనివాస్, నాగబాబు, డి.శ్రీనివాస్, బి.శ్రీను, బి.రాధాకృష్ణ, రామకృష్ణ బాబు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూలై 1:**

విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విపత్తుల నిర్వహణ, ముందస్తు సన్నద్ధత చర్యలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు స్పందన దళం) అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేందుకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలో ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన సహాయక చర్యలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు, సహాయక బృందాల మోహరింపు, పడవలు, లైఫ్ జాకెట్లు, అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తక్షణమే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, జిల్లా యంత్రాంగం, పోలీసు, అగ్నిమాపక, వైద్య, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత వరదల అనుభవంతో అధికారులు పకడ్బందీ కార్యాచరణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ కు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి



రామ్మూర్తి, కలెక్టరేట్ ఓఎస్డీ వెంకటేశ్వర్లు, స్టేషన్ ఫైర్ అధికారి రామిరెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, కానిస్టేబుల్స్ సందీప్ రెడ్డి, ఆంజనేయులు నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా. డెంటల్ డాక్టర్ రాయపూరి రాజేష్ ను సన్మానించిన.

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ మీసాల ప్రకాష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డెంటల్ డాక్టర్ రాయపురి రాజేష్ ని సన్మానిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మీసాల ప్రకాష్ లు. మాట్లాడుతూ సమాజానికి వైద్యులు అందిస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించి వారిని గౌరవించడం మరియు కృతజ్ఞతలు చెప్పడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం జాతీయ వైద్యుల దినోత్సవం అనేది వ్యక్తిగత జీవితాలు మరియు సమాజాలకు సమాజాలకు. వైద్యులు చేసిన సేవలను గుర్తించడానికి జరుపుకునే రోజు అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయపురి రాజేష్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ వసీం శ్రీరామ్ రాజేష్ భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ తోగర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# నగరంలోని అబ్బని గుంట ప్రాంతంలో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ తీరును పరిశీలించిన.

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల్ నవీన్ రాజ్,వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



తెలంగాణ రాష్ట్ర అటవి, పర్యావర దేవాదాయ శాఖా మాత్యులు కొండా సురేఖ , మాజీ ఎమ్మెల్సీ కొండా మురలీదర్ రావు ఆదేశం మెరకు అబ్బినికుంటలో ా×= తీరును పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ,వరంగల్ జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఈ సందర్భం గా గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాశ్ లు మాట్లాడుతూ కొండా దంపతుల ఆదేశాల మెరకు వరంగల్ తూర్పు నియోజక వర్గంలో ా×= తీరును పరిశీలిస్తూ ధరఖాస్తు ఫారాలను ఇంటింటికి అందజేసి నింపి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ దీూాలకు దీూా లకి దీూాలు ధరఖాస్తు ఫారములు అంద జేయాలని ఒక్క ఓటుకుండా మిస్సవ్వకుండా చూడాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో, బుర మహేందర్, గుళ్ళపల్లి రామక్రిష్ణ, సర్దార్ జస్వీర్ సింగ్ ,సందెల లజర్, బల్ల సదానందం, కొండమీది సదానందం, కోటెశ్వర్, రాజేందర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు .

# 42 వ డివిజన్లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన.


**వరంగల్ మండల తాసిల్దార్ ఎం.డి ఇక్బాల్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం రంగశాయిపేట 42వ డివిజన్లో 8,వ బ్లాకు గడి మైసమ్మ జంక్షన్ కోమటివాడ కురుమ వాడ ముస్లిం కాలనీ లో ఇంచార్జ్ మునుకుంట్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో, ఇంటింటి ఓటర్ ా×= ఐడెంటిఫికేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కిల వరంగల్ ఎమ్మార్వో , ఎం.డి.ఇక్బాల్ మండల రెవెన్యూ అధికారి వరుణ్ రాజ్ , దీూా బజ్జూరి లావణ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ పాల రంజిత్ 42వ డివిజన్ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



# కబ్జాదారులతో కలిసిపోయారా.










## కట్టమైసమ్మ చెరువు(లింగ చెరువు)కు కష్టం వచ్చింది.

## సుందరీకరణ పేరుతో చెరువును మింగేస్తున్న పట్టించుకోరా.

## కలెక్టర్ ఆదేశాలను తుంగలోతొక్కి, కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు,

## ఇరిగేషన్ అధికారులు,

## బిల్డర్స్ కు ఓ అధికారపార్టీ నాయకుడి అండ

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి టి రమేష్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రముఖ కట్టమైసమ్మ దేవాలయం ఎదురుగా ఉన్న కట్టమైసమ్మ (లింగం )చెరువు సుందరికరణ పేరుతో అధికారులు కబ్జా దారులకు కట్టాబేడుతన్నారు.లింగ చెరువు విస్తీర్ణం దాదాపు 16ఎకరాలుఉండగా, మరో 18 ఎకరాల్లో ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లు ఉన్నాయి. చెరువు చుట్టూ ఉన్న అనేక వెంచర్ల యజమానులు ఈ స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మించిన పరిస్థితి. చింతల్ కు చెందిన ఓ బడా బిల్డర్, మరి కొందరు బిల్డర్లు లింగ చెరువు బఫర్ జోన్ల ను ఆక్రమించుకోవడమే కాక, అందులో నుండే రోడ్లు వేయడం చూస్తే, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు ఏ మేరకు సహకరించారో తెలుస్తోంది.. సూరారం లింగ చెరువు సుందరీ కరణ పనుల్లో భాగంగా సుమారు 5 కోట్లను వెచ్చించి పనులను ముమ్మరంగా చేస్తున్నారు. వాకింగ్ ట్రాకు, పచ్చని చెట్లు ఏర్పాటుచేసి అక్రమార్కులకు ఆహ్లాదాన్ని పంచే ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులతో ఆయా వెంచర్లవారు ఆక్రమించుకున్న ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ స్థలాలు దర్జాగా దక్కించుకునే అవకాశం ఈ సుందరీకరణ పనులతో జరగనుంది. మరోవైపు లింగ చెరువు సగానికి సగం కుచించుకపోగా పరిసరాల్లోని వెంచర్ల మురుగు నీరంత చెరువులోకి చేరి దుర్గంధం గా మారే పరిస్థితి ఏర్పడనుంది. ఇప్పటికే చెరువు దుర్గంధంగా మారి పరిసరాలను కంపుతో ముంచి వేస్తుంది. ఒక పథకం ప్రకారం పలు వెంచర్ల వారికిసహకరించేందుకే చెరువు సుందరీ కరణ పనులు ప్రారంభించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి... సూరారం కట్టమైసమ్మ చెరువు ( లింగ చెరువు)ను పూడ్చివేస్తున్న వెంచర్ నిర్వాహకులు.. బడా నిర్మాణ సంస్థల బహిరంగ కబ్జాలకు ఇరిగేషన్ శాఖ ఎన్వోసీలు ఇచ్చినట్లు ఆరోపణలు.. ఇరిగేషన్ శాఖ అధికారులు విధులు మరిచి సూరారం కట్టమైసమ్మ చెరువులో( లింగ చెరువు) బహుళ అంతస్తుల నిర్మాణాలు ప్రారంభం కావడంతో చెరువు కనుమరుగు కానున్నదని స్థానికుల ఆందోళన చెందుతున్నారు.. ఒక మాజీ ప్రజా ప్రతినిధి కూడా ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లను ఆక్రమించి నిర్మాణాలను చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు. పైగా ఈ అభివృద్ధి. ప నుల ద్వారా వారికి కూడా లాభం చేకూర నుంది చెరువులు పరిరక్షించే రెవెన్యూ,నీటిపారుదల శాఖ,మామూళ్ళు దండుకొని చర్యలు చేపట్టకుండా ద్యం చూస్తున్నారు.ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ ద్వారా ఫిక్స్ చేయగా దిమ్మతిరిగే నిజాలు బయట పడుతున్నాయి. సూరారంలో యం.ఎస్.యం వెంకటసాయి బిల్డర్స్ నిర్మాణ దారులు బరితెగించి . 30 ఫీట్ల బఫర్ లో బహుళ అంస్తుల నిర్మాణం జరుగుతుండగా ఎఫ్.టి.ఎల్ లోపల మరో నిర్మాణానికి తవ్వకాలు జరిపి సిద్ధంగా ఉంచారు.. అవసరం లేనిచోట చెరువులో మట్టినింపి రోడ్లువేశారు.. పట్టపగలే జేసిబితో చెరువును పూడ్చి వేశారు.. ఇరిగేషన్ చట్టాలు, నిబంధనలు కాదని అధికారుల కనుసన్నల్లోనే చెరువులు అంతరించి పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం కట్టమైసమ్మ చెరువులో బహిరంగంగా మట్టినింపి పూడ్చివేతలు చేపడుతున్నారు.. యం.ఎస్.యం వెంకటసాయి బిల్డర్స్ ప్రైవేటు లిమిటెడ్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో "సాంభవతి లేక్ వ్యూ" పేరుతో కట్టమైసమ్మ లేక్ నే కబ్జాచేస్తున్నారు.. కబ్జాలకు గురువుతున్నాయని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం .చేరవేసేందుకు స్థానికులు ప్రయత్నించినా..! స్పందించకపోవడం గమనార్హం. గతంలో అప్పటి మంత్రి దేవేందర్ గౌడ్ సూరారం కట్టను అందంగా తీర్చిదిద్ది ట్యాంకు బండ్ తరహాలో తీర్చిదిద్దుతామని అప్పట్లో హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో లింగ చెరువు కాస్త చిన్న కుంట గా మారిపోతుంది. అవుతుంది. చెరువుల పరిరక్షణకై ప్రత్యేక జీవోలు ఉన్నప్పటికీ. అవి ఎక్కడ అమలవుతున్నాయో అధికారులకేతెలియాలి.. చెరువులు కబ్జాలకు గురి కాకుండా కఠినమైన చట్టాలు, నిబందనలు ఉన్నప్పటికీ అధికారులు చెరువులను కాపడలేక పోతున్నారు. పైగా జేబులు నింపుకునే ఆలోచనలోనే ఉన్నారు. "అక్షాంశ.. రేఖాంశ" పద్దతిలో ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ కూడా 2013లోనే ఫిక్స్ చేశారు.. ఈ వ్యవహారం హెచ్ఎండిఏ పరిధిలో ఇరిగేషన్ అధికారుల కమిటి సర్వేతో "లాట్యిట్యూడ్–లాంగీట్యూడ్" ద్వారా కోఆర్డినేట్స్ ఏర్పాటు చేశారు కూడా. కుత్బుల్లాపూర్ సూరారం సర్వే నెంబర్ 94 లో మొత్తం 16 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో కట్టమైసమ్మ చెరువు విస్తరించి ఉంది.. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో మరో 18 ఎకరాలు ఉన్నట్లు సమాచారం.. ఒకప్పుడు చెరువుకు రెండు తూములు ఉండేవని స్థానికులు చెబుతున్నారు. తూములు పూడ్చి వేయగా పైనకల్వర్టుకు నిర్మించిన గోడ మాత్రం ఇప్పటికీ సాక్ష్యంగా కనిపిస్తుంది. సూరారం గ్రామరైతులు వ్యవసాయం కూడా చేసేవాళ్ళు.. గొలుసుకట్టు కాలువలకు ఎలాంటి ఆటంకాలు ఉండేవి కావు.. అలాంటి చెరువు ఇప్పుడు బడా నిర్మాణ సంస్థల చేతుల్లో కనుమరుగు కానున్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.. కట్టమైసమ్మ చెరువు పక్కనే ఉన్న పట్టా భూమిలో బహుళ అంతస్తుల నిర్మాణాలను యం.ఎస్.యం వెంకటసాయి బిల్డర్స్ ప్రైవేటు లిమిటెడ్ నిర్మాణ సంస్థ చేపడుతున్నారు.. సూరారంలో "సాంభవతి లేక్ వ్యూ పేరుతో నిర్మిస్తున్న నిర్మాణాలు కట్టమైసమ్మ చెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో నిర్మిస్తున్నారు.. "అక్షాంశ–రేఖాంశం" పద్ధతిలో ఏర్పాటు చేసిన ఎఫ్.టి.ఎల్ కోఆర్డీనేట్స్ ప్రకారం బఫర్ జోన్లోనే బహుళ అంతస్తుల భవన నిర్మాణం సుమారు 30 ఫీట్లు ఆక్రమించి నిర్మించారు.. ఎఫ్.టి.ఎల్ పిల్లర్ నెంబర్ (కోఆర్డీనేట్స్ ప్రకారం మ్యాపులో సూచించిన విధంగా) 32, 33, 34, 35 మధ్యలో భారీ కట్టడాలకు నిర్మిస్తున్నారు.. అయినా నీటిపారుదల శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.. నర్సాపూర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ కట్టమైసమ్మ చెరువులో జేసిబితో పట్టపగలే యధేచ్ఛగా చెరువులో మట్టినింపుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం చూస్తే వారి పనితనానికి అద్దం పడుతుంది.బఫర్ జోన్లోనే అధికారపార్టీ నాయకుని రెండు అపార్ట్మెంట్లు.... కట్టమైసమ్మ చెరువు వెనుకవైపు మరో కబ్జాదారుడు బహుదూర్ పల్లి రైతుకు సంబంధించిన 7.25 ఎకరాలు కొనుగోలు చేసి వెంచర్ నిర్మాణం చేపట్టాడు..శిఖం భూమి కూడా సుమారు ఎ.1.30 గు. ఉన్నట్లు భూమి విక్రయించిన రైతు ద్వారా సమాచారం. కుత్బుల్లాపూర్ కబ్జాదారులకు అండగా ఉన్న ప్రముఖ ప్రజాప్రతినిధి భాగస్వామ్యం కూడా ఈ వెంచర్ లో ఉన్నట్టు తెలుస్తుంది... ఈ వెంచర్ నిర్వాహకుడు చెరువు స్థలం కబ్జా చేసేందుకు ప్రజాప్రతినిధిని పార్టనర్ గా చేసుకున్నారని. అందుకే చెరువులోనే ప్రహరీగోడ నిర్మించినప్పటికీ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. మరోవైపు ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ ప్రకారం పిల్లర్ నెంబర్ 22 నుండి 23 ప్రకారం 30 ఫీట్ల బఫర్ జోన్లో రెండు భారీ అపార్ట్మెంట్ లు నిర్మించారు.. ఈ విషయాన్ని అప్పట్లోనే అధికారులతో కొందరు ప్రస్తావించగా బఫర్ జోన్లో లేదని చెప్పడం గమనార్హం..ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, సూరారం లింగం చెరువు (కట్ట మైసమ్మ చెరువు)తో పాటు నియోజకవర్గంలోని ఇతర చెరువులను పరిరక్షించాల్సిన అవసరం ఉంది... గతంలో మత్స్యకారులు సూరారం చెరువు కబ్జాకు గురువుతుండడం, గొలుసు కట్టు కాలువలు కూడా ఆక్రమణకు గురి కావడంపై ఆందోళన కు దిగిన విషయం తెలిసిందే. ( ఫైల్ ఫోటోలతోపాటు, సుందరీ కరణ ఫోటోలు చూడవచ్చు).నీటిపారుదల శాఖ, మామూళ్ళు దండుకొని చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి సూరారం కట్టమైసమ్మ లింగచెరువు ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ ద్వారా ఫిక్స్ చేయగా దిమ్మతిరిగే నిజాలు బయట – పడుతున్నాయి. సూరారంలో యం.ఎస్. యం వెంకటసాయి బిల్టర్స్ నిర్మాణ దారులు బరితెగించి . 30 ఫీట్ల బఫర్ లో బహుళ అంస్తుల నిర్మాణం జరిపింది.ఎఫ్.టి.ఎల్ లోపల మరో నిర్మాణానికి తవ్వకాలు జరిపి సిద్ధంగా ఉంచారు.. అవసరం లేనిచోట చెరువులో మట్టినింపి రోడ్లువేశారు.. పట్టపగలే జేసిబితో చెరువును పూడ్చి వేశారు.. ఇరిగేషన్ చట్టాలు, నిబంధనలు కాదని అధికారుల కనుసన్నల్లోనే చెరువులు అంతరించి పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం సూరారం కట్టమైసమ్మ చెరువులో బహిరంగంగా మట్టినింపి పూడ్చివేతలు చేపడుతున్నారు.. యం.ఎస్.యం. వెంకటసాయి బిల్డర్స్ ప్రైవేటు లిమిటెడ్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో "సాంభవతి లేక్ వ్యూ" పేరుతో కట్టమైసమ్మ లేక్ నే కబ్జాచేస్తున్నారు.. కబ్జాలకు గురువుతున్నాయని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారంచేరవేసేందుకు స్థానికులు ప్రయత్నించినా..! స్పందించకపోవడం గమనార్హం. గతంలో అప్పటి మంత్రి దేవేందర్ గౌడ్ సూరారం కట్టను అందంగా తీర్చిదిద్ది ట్యాంకు బండ్ తరహాలో తీర్చిదిద్దుతామని అప్పట్లో హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాత ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో లింగ చెరువు కాస్త చిన్న కుంట గా మారిపోతుంది. అవుతుంది. చెరువుల పరిరక్షణకై ప్రత్యేక జీవోలు ఉన్నప్పటికీ. అవి ఎక్కడ అమలవుతున్నాయో అధికారులకేతెలియాలి.. చెరువులు కబ్జాలకు గురి కాకుండా కఠినమైన చట్టాలు, నిబందనలు ఉన్నప్పటికీ అధికారులు చెరువులను కాపడలేక పోతున్నారు. పైగా జేబులు నింపుకునే ఆలోచనలోనే ఉన్నారు. "అక్షాంశ.. రేఖాంశ పద్ధతిలో ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ కూడా 2013లోనే ఫిక్స్ చేశారు.. ఈ వ్యవహారం హెచ్ఎండీఏ పరిధిలో ఇరిగేషన్ అధికారుల కమిటి సర్వేతో "లాట్యిట్యూడ్–లాంగీట్యూడ్" ద్వారా కోఆర్డినేట్స్ ఏర్పాటు చేశారు కూడా. కుత్బుల్లాపూర్ సూరారం సర్వే నెంబర్ 94 లో మొత్తం 16 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో కట్టమైసమ్మ చెరువు విస్తరించి ఉంది.. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో మరో 18 ఎకరాలు ఉన్నట్లు సమాచారం.. ఒకప్పుడు చెరువుకు రెండు తూములు ఉండేవని స్థానికులు చెబుతున్నారు. తూములు పూడ్చి వేయగా పైన నీటిపారుదల శాఖ, మామూళ్ళు దండుకొని చర్యలు చేపట్టకుండా చోద్యం చూస్తున్నారు.ఎఫ్.. ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో మరో 18 ఎకరాలు ఉన్నట్లు సమాచారం.. ఒకప్పుడు చెరువుకు రెండు తూములు ఉండేవని స్థానికులు చెబుతున్నారు. తూములు పూడ్చి వేయగా పైన ఉన్న భూమి ఆక్రమణలకు గురి అయ్యింది. కట్టమైసమ్మ చెరువు ను కబ్జా చేస్తున్న వారిపై ప్రభుత్వం హైడ్రా చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**కరీంనగర్ జూలై 01(ప్రజా క్రాంతి)**


కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో వైద్యుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యులు అందించే సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ఈ సందర్భంగా బి.సి. రాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అల్ఫోర్స్ పాఠశాలలో చదివి వైద్యులుగా ఎదిగిన పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు. అలాగే డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్ల విశిష్టతను చాటిచెప్పే నాటికలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం.

**కమాన్ పూర్ ప్రజా క్రాంతి జూలై 1.**

కమాన్ పూర్ మాజీ ఎంపీపీ లైన్స్ క్లబ్ సభ్యుడు కోలేటి మారుతిని ఘనంగా సన్మానించారు.లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ రైస్ మిల్లర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోలేటి మారుతి అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, ముకుంద రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో విద్యార్థులతో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**కరీంనగర్ జూలై 01నీలగిరి వార్త**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని అపోలో రీచ్ హాస్పిటల్స్‌లో రావ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి, సమాజ ఆరోగ్య పరిరక్షణలో వారి సేవలను కొనియాడారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. నాగ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో సేవలందిస్తున్న వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల ఆహారం, వ్యాయామం, వ్యాధుల నివారణపై వైద్యులు అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శింపజేసి ఆధునిక వైద్య సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు, రావ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ రహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్కూల్ యాజమాన్యానికి అపోలో రీచ్ హాస్పిటల్స్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూలై 1.**

కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయకుమార్ చే కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించి సన్మానించడం జరిగినది . ఈ సందర్భంగా పలువురికి పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ ,కోశాధికారి డాక్టర్ విజయకుమార్, లైన్స్ క్లబ్ క్లబ్ డైరెక్టర్ కోలేటి మారుతి , సీనియర్ జర్నలిస్టు లయన్ జబ్బార్ ఖాన్ , బొజ్జ రాజసాగర్ ముకుంద రాజన్న చోడవరపు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ విష్కరణ.

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు.
- రైతు భరోసా, మహిళా సంక్షేమ పథకాలపై ప్రస్తావన.
- వర్షాలు కురిసి పంటలు కళకళలాడాలని ప్రార్థన.

**కోటగిరి, జూలై 1, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని కోటగిరి మండలానికి చెందిన గౌడ కులస్తులు అదరూ కలిసి మంత్రి పొన్నాల ప్రభాకర్ కు పూలగొౌచ్చాలు వచ్చి నన్ను స్వాగతం పలికారు ఏ తొండ శ్రీ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన విచ్చేసిన మంత్రి పొన్నాల ప్రభాకర్ గ్రామస్తులు అందరూ కలిసి స్వాగతం పలికారు రోడ్లు రవాణా శాఖ మంత్రి పొన్నాల ప్రభాకర్ చేతుల మీదుగా రేణుక ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన అన్న చేతుల మీదుగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాస్త బాలరాజ్ ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నాల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు రైతులను ఆదుకోవడానికి రైతు భరోసా, పథకాలు అందిస్తూ మరోవైపు మహిళలను కోటీశ్వరులుగా చేయడానికి వడ్డీ లేని రుణాన్ని అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు మహిళలకు బస్సు సౌకర్యం కల్పించడం వల్ల మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ సందర్భంగా మంత్రి పొన్నాల పభాకర్ గుర్తు చేశారు ఈ వానాకాలం సీజన్ లో పుష్కలంగా వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చని పంటలతో పంటలు పంట కరకరలాడుతూ ఉండాలని ఆ ఎల్లమ్మ తల్లిని ప్రార్థిస్తున్న మంత్రి పొన్నాల ప్రభాకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండలానికి చెందిన 108 సిబ్బంది ఎలాంటి సంఘటనలు జరగకుండా వారి సేవలను అందించారు. కోటగిరి ఏతొండ వివిధ గ్రామాల గౌడ కుల సంఘం సభ్యులు పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# వైద్యుల సేవలు అమూల్యం:

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ విద్యార్థులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 1**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు మెడికోవర్ ఆసుపత్రిని సందర్శించి వైద్యులకు పుష్పగుచ్ఛాలు అందజేసి డాక్టర్స్ డే శు భాకాంక్షలు తెలిపారు.సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో వైద్యుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంటూ వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల అభినందనలకు వైద్యులు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు మెడికోవర్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

## ఆరోగ్య ప్రదాతలను గౌరవిస్తూ సన్మానాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


వైద్యులు ప్రాణదాతలు. అర్థరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా వైద్య సేవలు అందజేస్తుంటారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే వైద్యులు భగవంతుడితో సమానమని భావిస్తుంటారు. ప్రముఖ డాక్టర్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జన్మదినం పురస్కరించుకుని ఆయన అందజేసిన విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా జూలై-1వ తేదీన డాక్టర్స్‌డేగా వ్యవహరిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ తో పాటు పసుల శ్రీధర్ అన్నం నర్సయ్య మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



# భక్తి వైభవంలో బద్ది పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన...అనంతపల్లికి ఆధ్యాత్మిక శోభ











**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని చందుర్తి మండలం అనంతపల్లి గ్రామం బుధవారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బద్ది పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజ లు,హో మాలు, మంగళహా రతులతో ఆలయ ప్రాంగ ణం భక్తి పారవశ్యంతో మార్మోగింది గ్రామానికి చెందిన బైరి హనుమంతు ఆశీర్వాదాలతో ఆయన కుమారుడు బైరి శంకరయ్య--శారద దంపతులు తమ స్వంత స్థలంలో,స్వంత నిధులతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడంతో పాటు అభివృద్ధికి తమవంతు సేవ చేయాలనే సంకల్పంతో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు బైరి హనుమంతు కుటుంబ సభ్యులు తెలిపారు.పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా గ్రామ ప్రజలు,మహిళలు, యువత,చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయ డంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.గ్రామాభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ,సేవా కార్యక్రమాల్లో ముందుండే బైరి హనుమంతు, బైరి శంక రయ్య శారద దంపతులను గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,గ్రామస్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. వారి సేవా భావం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.ఈ శుభ సందర్భంగా భక్తుల జైజైధ్వానాలు,మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ మహోత్సవం అనంతపల్లి గ్రామ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టరేట్ అధికారికి ఎం సి పి ఐ యు వినతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మాఫియా ను అరికట్టాలని, గుడిసె వాసులపై పోలీసులు - రెవెన్యూ యంత్రాంగం ను ఉసిగొల్పి ఇండ్ల కూల్చివేత ను ఆపాలని, గుడిసె వాసులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రమేష్, ఆసిఫ్, రాజు, సత్యం, నరసింహులు, లింగం అస్మా.పార్వవా తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి అత్యంత గొప్పది

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజానికి అమూల్యమైన సేవలు అందిస్తున్న వైద్యుల సేవలు ఎనలేనివని, అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి అత్యంత గొప్పదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా వైద్యాధికారులను సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశంలో ప్రతి సంవత్సరం జూలై 1న ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, జయంతి, వర్ధంతి సందర్భంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. వైద్యులు తమ జ్ఞానం, నైపుణ్యం, సేవాభావంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని కొనియాడారు. రోగుల పట్ల మానవత్వం, సహానుభూతితో వ్యవహరిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటి, డిసిహెచ్ఎస్ఓ గోపాల్, వైద్యాధికారులు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో సైబర్ జాగ్రూకత దివస్ అవగాహన కార్యక్రమం

## వైద్యులు, వైద్య సిబ్బంది సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి- డీ4సీ ఎస్ఐ నరేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు డాక్టర్స్ డే, సైబర్ జాగ్రూకత దివస్ సందర్భంగా కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో డీ4సీ ఆధ్వర్యంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బందికి సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, డీ4సీ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాస్ స్కామ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, నకిలీ ప్రకటనల మోసాలు, గుర్తింపు దొంగతనం, క్రెడిట్/డెబిట్ కార్డు మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా మోసాలు వంటి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా బాస్ స్కామ్‌లో ఆసుపత్రి ఉన్నతాధికారుల పేరుతో వాట్సాప్, ఎస్ఎంఎస్ లేదా ఇ-మెయిల్ ద్వారా అత్యవసరంగా డబ్బు పంపాలని కోరుతూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు సంబంధిత అధికారిని నేరుగా సంప్రదించి ధృవీకరించిన తర్వాత మాత్రమే స్పందించాలని సూచించారు.అపరిచితులతో వ్యక్తిగత, బ్యాంకింగ్, ఆర్థిక వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే బలమైన పాస్‌వర్డ్లు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వంటి సైబర్ భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఞఞఞ.ఎఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని, తొలి గంట గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేస్తే నష్టపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అవగాహన కల్పించారు.



# పట్టణంలో అక్రమంగా నిర్మిస్తున్న, నిర్మించిన కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

## కామారెడ్డి పట్టణ మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం సమర్పించిన బీజేపీ కౌన్సిలర్ లు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో గతంలో, ప్రస్తుతం యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా డివియేషన్ లేకుండా, సెల్లార్ అనుమతి లేకుండా పార్కింగ్ సదుపాయం లేకుండా, నాలా పై భవనాలు నిర్మిస్తున్నారని వీటి విషయంలో కొంత మంది చేతి వాటం చూపి కట్టడాల నిర్మాణానికి సహకరిస్తున్నారని ఈ విషయంలో సరియైన విచారణ చేపట్టి అక్రమ కట్టడాల విషయంలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కి వివరించినట్టు తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరిగినా, అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోక పోయినా బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం తప్పదని అన్నారు. అలాగే చేతివాటం చూపే అధికారులు, రాజకీయ నాయకుల మాటలు నమ్మి నిర్మాణాలు చేపడితే తర్వాత జరిగే పరిణామాలకు యజమానులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.



# జీవన్ రక్షక్ అవార్డు గ్రహీతగా డాక్టర్ పల్స హరీష్ గౌడ్

## డాక్టర్స్ డే సందర్భంగా విశిష్ట సేవలకు గుర్తింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ పల్స హరీష్ గౌడ్ కు ప్రతిష్ఠాత్మక "జీవన్ రక్షక్ అవార్డు" ప్రదానం చేశారు. మాజీ మంత్రి, సినీ నటుడు డాక్టర్ బాబు మోహన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.వైద్య రంగంలో ప్రజలకు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి పీపుల్ మీడియా పాయింట్ సంస్థ ఈ అవార్డుకు డాక్టర్ హరీష్ గౌడ్‌ను ఎంపిక చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి మొత్తం 50 మంది వైద్యులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా, వారిలో తనకు చోటు దక్కడం ఎంతో గర్వంగా ఉందని డాక్టర్ హరీష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి వైద్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

## సిద్ధి శ్రీధర్ గుప్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఇటీవల మృతి చెందిన తన వార్డు ఓటర్ దరీ పోశెట్టి కుటుంబానికి ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ సిద్ది శ్రీధర్ గుప్తా పదివేల రూపాయల చెక్కును బుధవారం అందించారు. మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సిద్ది శ్రీధర్ గుప్తా ఎన్నికల సమయంలో సొంత మేనిఫెస్టోలో విడుదల చేశారు. తన వార్డు పరిధిలోని ఓటర్లలో ఎవరైనా మృతి చెందితే దహన సంస్కారాలకు పదివేల రూపాయలు అందిస్తానని వాగ్దానం చేశారు. అలాగే ఆడ కూతురు పుడితే 10 వేల రూపాయలు, ఆడ కూతురు వివాహానికి 11,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. అలాగే బాడీ రిఫ్రిజిరేటర్ వార్డు ఓటర్ల కోసం అందుబాటులో ఉంచుతానని, వార్డులోని ఓటర్లు ఇండ్లు నిర్మించుకుంటే అవినీతికి తావు లేకుండా పర్మిషన్లు ఇప్పిస్తానని వివిధ రకాల హామీలను ఓటర్లకు గుప్పించారు. సిద్ధిశ్రీధర్ గుప్తా పై ఉన్న అభిమానము, ప్రకటించిన మేనిఫెస్టో కు ఆకర్షితులైన ఎనిమిదవ వార్డు ఓటర్లు స్వతంత్ర అభ్యర్థి సిద్ది శ్రీధర్ గుప్తాను భారీ మెజారిటీతో గెలిపించారు.



# ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయొద్దు

## జిల్లా కలెక్టర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు వినతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగిస్తూ, ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయవద్దని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏ ఓ కు వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించడం వల్ల గ్రామీణ కూలీల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించుకోవాలని కోరారు. కొత్త చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో తన వాటాను తగ్గిస్తోందని, మిగిలిన భారం రాష్ట్రాలపై పడుతుందని తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో ఉపాధి పనులకు పరిమితులు విధించడం, కనీస వేతనాలపై స్పష్టత లేకపోవడం, పని ప్రదేశంలో ఫొటోలు అప్‌లోడ్ చేసినప్పుడే వేతనాలు చెల్లించడం వంటి నిబంధనలు కార్మికులకు ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీల పాత్రను తగ్గించడం, ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏబీజీ -- రామ్‌జీ చట్టాన్ని అమలు చేయకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రం పంపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్లే మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వామపక్షాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్య వర్గ సభ్యురాలు పి. పద్మ మరియు కామారెడ్డి జిల్లా సమితి సభ్యులు. అనంతరం ఆమె మాట్లాడుతూ పెరిగిన ధరలను తగ్గించాలని అదేవిధంగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా ఐదు లక్షల ఇండ్లలోను తక్షణమే జిల్లాలో అందరికీ అందే విధంగా చూడాలని ఆమె అన్నారు. రైతులకు ఎరువులను అందించాలని రైతు ఎరువులను యూరియా అందుబాటులో అందే విధంగా చూడాలని అదేవిధంగా ప్రతి పౌరునికి ఓటు హక్కును వినియోగించే విధంగా ప్రభుత్వమే పగడ్బందీగా సర్వే నిర్వహించాలని నిరుపేదలకు ఎన్నికల్లో ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీలను ఇంటి నిర్మాణం బ్యాంకు లోన్ మరియు పెంచిన పెట్రోల్ గ్యాస్ డీజిల్ నిత్యవసర ధరలను తగ్గించాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని రైతులకు ఉచితంగా ఎరువులు రైతుబంధు మరియు పెన్షన్లు రేషన్ కార్డులు ఆసరా పింఛన్లను పగడ్బందీ అమలు చేయాలని, అదేవిధంగా కార్మిక రంగానికి అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరిగిందని ఆమె అన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటీకరణను మానుకోవాలని పేద ప్రజలకు విద్యార్థు కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి.పద్మ, కామారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్.దశరథ్ మరియు జిల్లా సహాయ కార్యదర్శి దుబాస్ రాములు, రాజమణి దేవయ్య, ప్రవీణ్, ప్రమీల, అశోక్, శ్రీనివాస్, రఫిక్, గంగమణి, రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కామారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం

## - విద్య, క్రీడలు, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

## - ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలపడం తన లక్ష్యమని తెలిపారు. కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని అన్నారు. తాను విద్యాభ్యాసం చేసిన కామారెడ్డి బాయ్స్ హైస్కూల్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కామారెడ్డి బాయ్స్ హైస్కూల్‌లో ఏసీ తరగతి గదులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఆధునిక సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, స్మార్ట్ లైబ్రరీ, పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం, ప్రత్యేక క్రీడా మైదానాలు, విద్యార్థులకు అన్ని మౌలిక వసతులతో రాష్ట్రంలోనే రోల్ మోడల్ ప్రభుత్వ పాఠశాలగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ పనులకు సీఎంఆర్ నిధులతో పాటు అవసరమైతే తన సొంత నిధులను కూడా వినియోగించి త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు జర్మన్ టెక్నాలజీ డేలైట్ ఇంద్ర గాంధీ స్టేడియం ఏర్పాటుకు ఎంఎస్ఎన్ ఫార్మా సంస్థ సీఎస్ఆర్ నిధుల 78 లక్షల తో బాధ్యతలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలతో 8 లేన్ అథ్లెటిక్స్ ట్రాక్, నాలుగు టెన్నిస్ కోర్టులు, వాలీబాల్ కోర్టు, యోగా భవన్, ఆధునిక జిమ్, మహిళలు--పురుషులకు వేర్వేరు డ్రెస్ చేంజింగ్ రూములు, రైఫిల్ షూటింగ్ సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని, త్వరలో స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మిస్తామని వెల్లడించారు. కామారెడ్డి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తయారవ్వాలన్నదే తమ సంకల్పమన్నారు. దోమకొండ మండల కేంద్రంలో రూ.10 కోట్ల వ్యయంతో ఫైర్ స్టేషన్, 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ఎమ్మార్వో కార్యాలయ నిర్మాణాలకు పరిపాలనా అనుమతులు లభించాయని తెలిపారు. ఈ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు అందిస్తూ ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్నారని అన్నారు.కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆధునిక రహదారులు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాల విస్తరణ, పార్కుల అభివృద్ధి, జంక్షన్ల సుందరీకరణ,



సీసీ రోడ్లు, పట్టణ పరిశుభ్రత, భూగర్భ మురుగు కాలువల నిర్మాణం వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలు, రైతులకు విద్యుత్, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, పల్లె ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, మహిళా సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.కామారెడ్డి జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించి యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు సాగునీరు, ఎరువులు, విత్తనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల ఆదాయం పెంచేందుకు మార్కెటింగ్ సదుపాయాలు, గోదాములు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

కామారెడ్డి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాళేశ్వరం (ప్రాణహిత--చేవెళ్ల) ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి ప్రత్యేకంగా చర్చిస్తామని చెప్పారు.గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో చేసిన మార్పుల వల్లే కామారెడ్డి జిల్లాకు సాగునీరు అందడంలో ఆటంకాలు ఏర్పడ్డాయని విమర్శించారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో రూపొందించిన అసలు ప్రణాళిక ప్రకారమే ప్రాజెక్టును పూర్తి చేసి కామారెడ్డి రైతుల కలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.కామారెడ్డి అభివృద్ధే నా ధ్యేయం. విద్య, వైద్యం, సాగునీరు, క్రీడలు, పరిశ్రమలు, మౌలిక వసతులు, యువతకు ఉపాధి, రైతుల సంక్షేమం ప్రతి రంగంలో కామారెడ్డిని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడానికి అహర్నిశలు శ్రమిస్తాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేస్తాం" అని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, రెడ్డి నాయక్, రాజా గౌడ్, నౌసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుతారి రమేష్, తిరుమల గౌడ్, ఐరేని నర్సయ్య, సత్యం, అన్వర్ అహ్మద్, అంజద్, లడ్డు, వాజిద్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సిద్దిక్, జావిద్, మాజీద్, మసూద్, యూనిస్, అధికారులు, రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి, మల్లికార్జున్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం






## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ ఫోరం సమీపంలో అమృత్ (రావీ=ఖు) పథకం కింద నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పనులకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కామారెడ్డి పట్టణ ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ. 93 కోట్లతో సమగ్ర తాగునీటి ప్రాజెక్టును చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు కింద పట్టణంలో మొత్తం 9 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించగా, ఇప్పటికే 8 ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.


విద్యానగర్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల సమీకరణలో కొంతకాలంగా ఇబ్బందులు ఎదురయ్యాయని, చివరకు రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ కేటాయించిన స్థలంలో ట్యాంక్ నిర్మాణానికి అవకాశం లభించడంతో నేడు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ స్థలాన్ని ప్రజా ప్రయోజనం కోసం అందించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ తొమ్మిదో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తయితే కామారెడ్డి పట్టణంలో తాగునీటి సరఫరా మరింత సమర్థవంతంగా జరిగి, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని షబ్బీర్ పేర్కొన్నారు. అలాగే పట్టణంలో దాదాపు 100 కిలోమీటర్ల మేర చేపట్టిన కొత్త తాగునీటి పైప్‌లైన్ పనులు కూడా పూర్తికావచ్చాయని, త్వరలోనే ప్రతి ఇంటికి నాణ్యమైన తాగునీటిని అందించే లక్ష్యాన్ని ప్రభుత్వం సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని విధాలా కృషి కొనసాగుతుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు, రెడ్డి నాయక్, రాజా గౌడ్, నౌసిలాల్ నాయక్, నరేందర్ రెడ్డి, అంకం కృష్ణారావు, పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుతారి రమేష్, తిరుమల గౌడ్, ఐరేని నర్సయ్య, సత్యం, అన్వర్ అహ్మద్, అంజద్, లడ్డు, వాజిద్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, సిద్దిక్, జావిద్, మాజీద్, మసూద్, యూనిస్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, కాలనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం పల్వంచ మండలం ఈసాయిపేట గ్రామంలో గ్రామదేవతలు శ్రీ పోచమ్మ తల్లి తోపాటు ఐదుగుళ్ళ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం మరియు బోనాల పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లికి మరియు గ్రామదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేసారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ ప్రజల ఐక్యతకు, భక్తి భావానికి నిదర్శనమని అన్నారు. గ్రామదేవతల పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం, ఆధ్యాత్మిక చైతన్యం సమాజంలో సత్సంబంధాలు, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల అభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ ధార్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన సహకారం కొనసాగుతుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. ఇసాయిపేట గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభత్వ సలహాదరు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభంజనం సృష్టించిన సింగరేణి పరిరక్షణ సదస్సు.






## తలలో నాలుకలా బాల్క సుమన్.

## మరో ఉద్యమానికి శ్రీకారం - మిర్యాల రాజిరెడ్డి

## జ్ఞానానికి ప్రాణం పోసిన హరీష్ రావు.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**


బీఆర్ఎస్ పార్టీ దాని అనుబంధ సంఘం టీ.బీ.జీ.కే.ఎస్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి పరిరక్షణ సదస్సులో హరీష్ రావు బోధనలో స్పష్టత, సరళత, లోతైన అవగాహన కల్పించాయి. మంచిర్యాల జిల్లా క్యాతన పల్లిలోని ఏం.ఎన్.ఆర్ గార్డెన్స్ కేంద్రంగా బుధవారం నిర్వహించిన ఈ సదస్సుకు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, టీ.బీ.జీ.కే.ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, హరీష్ రావు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్, దుర్గం చిన్నయ్య, దివాకర్ రావు, కోనేరు కోనప్ప, పుట్ట మధు, మున్సిపల్ చైర్మన్ సంధ్యారాణి రమేష్, బీఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్, రాజా రమేష్ దంపతులు, విజిత్ రావు, మూల రాజిరెడ్డి హాజరయ్యారు. సహాయ సహకారాలు అందించడం మొదలు తమదైన శైలిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి అందరికీ తలలో నాలుకలా ఉండే బాల్క సుమన్ ఇటీవల జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు మొదటిసారి రావడంతో బాల్క అభిమానులు జిల్లా నలుమూలల నుండి తండోపతండాలుగా తరలి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం నేపథ్యంలో జరుగుతున్న పరిస్థితులు, పరిణామాల పై బాల్క సుమన్, మిర్యాల రాజిరెడ్డి స్పష్టమైన సందేశం, సమచారం కార్మికులకు ఇచ్చారు. కార్మికులకు, సింగరేణి సంస్థకు సంబంధించి విరుద్ధంగా జరుగుతున్న విధానాలతో కాంగ్రెస్ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిన బంధువులు కలిసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు నిల్వల కుంభకోణం అంటూ సింగరేణి అధికారిక వెబ్ సైట్ లో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రశ్నించడంతో 26 లక్షల మెట్రిక్ టన్నులుగా సింగరేణి సంస్థ మార్పు చేసారని తెలిపారు. రోజుకు 40వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గిస్తూ లెక్కల్లో గోల్ మాల్ జరిగిందని హరీష్ రావు ఆరోపణలు చేశారు. అడ్రియాల లాంగ్ వాల్ గనిలో 18 నెలలుగా బొగ్గు ఉత్పత్తి లేకపోయినా 16,9870 నిల్వలుగా నమోదు చేశారని, బొగ్గు ఉన్నది నిజమే అయితే విద్యుత్ కేంద్రాల్లో కొరత ఎందుకు అని ప్రశ్నించారు. మందమర్రి ఏరియాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు పేర్కొండం హాస్యాస్పదం అని విలేకరులు వెళ్ళి పరిశీలించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణిలో తగ్గిన బొగ్గు ఉత్పత్తి అంటూ సింగరేణి నిధులు వంద కోట్లతో సీఎం ఫుట్ బాల్ క్రీడా ఏమిటని ప్రశ్నించారు. 2023 ఎన్నికల్లో సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏవని అన్నారు. అవినీతి అనైతికత విధానాలతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి అంటూ బీఆర్ఎస్ పాలనలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగితే కాంగ్రెస్ పాలనలో 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని అన్నారు. రామగుండం ఉపరితల గని పై బొగ్గు నిలువలు చూపించడానికి మరో ఏరియా నుండి బొగ్గు తెచ్చి కుప్పలుగా పోస్తున్న వీడియో దృశ్యాలు ప్రదర్శించారు. టెండర్ల మార్చి కోట్ల రూపాయలు కొల్లగొట్టే ప్రణాళిక కాంగ్రెస్ పార్టీ వారు సిద్ధం చేసుకున్నారని అందుకే సింగరేణిలో మునుపెన్నడూ ఎన్నడు లేని విధంగా సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్ విధానం తెచ్చారని అన్నారు. జైపూర్ విద్యుత్ కేంద్రం నుండి భారత్ సరిదిద్దులో సింగరేణికి స్థలాన్ని కేటాయించడం వరకు అంత విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు..

# వైద్య రంగంలో సరికొత్త విప్లవం జీఎం ఎన్.రాధాకృష్ణ

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

వైద్య శాస్త్రానికి కృత్రిమ మేధ ఏ.ఐ తోడవడంతో మానవ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని బుధవారం మందమర్రి పట్టణంలోని కేకే–1 డిస్పెన్సరీ వేదికగా జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా జిఎం రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకుని ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రాణాలు కాపాడే వైద్యులకు, వారి సేవలకు కృతజ్ఞతలు చెబుతూ, వైద్య వృత్తి గొప్పతనాన్ని, వైద్యుల త్యాగాలను గుర్తు చేసుకునే ప్రత్యేక సందర్భం డాక్టర్స్ డే అన్నారు. సింగరేణి సంస్థ కార్మికుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని విధులకు గైర్హాజరయ్యే కార్మికులకు వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చి క్రమబద్ధంగా విధులకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని కోరారు. వైద్య సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందిన డాక్టర్ పాక శ్రీజకు సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి జారీ చేసిన ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని జీఎం రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ, ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా ఉద్యోగం సాధించిన నక్క సుష్మను జీఎం సహా ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వర్ రావు, వైద్య అధికారి డాక్టర్ హుస్సేన్ ఖాన్, అర్ఫాత్ మరియు డిస్పెన్సరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

“దేవుడు ప్రతిచోటా ఉండలేక డాక్టరును సృష్టించాడు” అనే మాట అక్షరాలా నిజమని మరోసారి రుజువైంది. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో నిర్వహించిన సభలో, సమాజానికి ప్రాణదాతలుగా నిలుస్తున్న వైద్యుల సేవలను పలువురు ప్రశంసించారు. సేవకు మారుపేరుగా వైద్య వృత్తి.. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి మృత్యుంజయులుగా నిలిచి, నూతన ఉత్తేజాన్ని ఇచ్చే శక్తి కేవలం వైద్యులకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వైద్యులను గౌరవించుకోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ప్రధాన కార్యదర్శి ఎం.రాజన్న మాట్లాడుతూ, వైద్య రంగంలో వస్తున్న మార్పులను, డాక్టర్లు నిరంతరం నేర్చుకుంటూ సమాజానికి అందిస్తున్న అద్భుతమైన సేవలను వివరించారు. ఘన సన్మానం ఈ వేడుకల్లో భాగంగా, సుదీర్ఘకాలంగా వైద్య వృత్తిలో ఉంటూ రోగులకు అండగా నిలుస్తున్న ఐదుగురు ప్రముఖ వైద్యులను సంఘం ప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో డాక్టర్ పి. రామలింగం, డాక్టర్ పి. సుదర్శన్ రాజ్, డాక్టర్ కె. వెంకట్ రాజం, డాక్టర్ కె. వీరేశం, డాక్టర్ వి. విజయకుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు నరసింహం, సత్యనారాయణ, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, విశ్వనాథం, రామ్ కిషన్, పురుషోత్తం తదితరులు పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చివరగా జై గౌడ్ వందన సమర్పణ చేస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో వైద్యులపట్ల ఉన్న గౌరవానికి, సీనియర్ సిటిజన్స్ సంఘం చేపట్టిన ఈ సన్మాన కార్యక్రమం ఒక నిదర్శనంగా నిలిచింది.




# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సింగూర్ జలాశయంలో ప్రస్తుతం సుమారు 4.5 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఈ నిల్వలతో రానున్న 90 రోజుల పాటు తాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉందని తెలిపారు. అయినప్పటికీ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సింగూర్ నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన పక్షంలో స్థానికంగా అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. అలాగే ప్రతి మండలంలో తాగునీటి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఫామ్‌పాండ్లు, సోక్‌పిట్లు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు (వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లు) వంటి నీటి వనరుల అభివృద్ధి పనులను గుర్తించి, వాటి అమలుకు సంబంధించిన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తదుపరి సమీక్ష సమావేశానికి సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అవసరమైన చర్యలను ముందుగానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు.